TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 58 ఆదివారం, మార్చి 22, 2026 , పేజీలు - 08 వెల : 4/-

# రైతు భరోసా నిధుల విడుదల

## వేళ ప్రభుత్వం కీలక ప్రకటన



హైదరాబాద్ :రైతు భరోసా నిధుల పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘ నిరీక్షణ తరువాత రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. సంక్రాంతి సమయంలోనే ఈ నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని ప్రచారం జరిగింది. అప్పటి నుంచి వాయిదా పడుతూ వస్తున్న రైతు భరోసా నిధులు ఈ నెల 22న విడుదల కానున్నాయి. అయితే, గతంలో నిధులు జమ అయిన వారందరికీ తిరిగి ఈ సారి కూడా నిధులు అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదే సమయంలో జమ విధానం పైన స్పష్టత ఇచ్చింది.తెలంగాణ రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. యాసంగి రైతు భరోసా నిధుల విడుదలకు నిర్ణయించింది. రేపు (ఆదివారం) సీఎం రేవంత్ సిద్దిపేట జిల్లా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో ఈ రైతు బంధు నిధులను విడుదల చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతీయేటా రెండు విడతల్లో ఎకరాకు రూ.6వేల చొప్పున నిధులు విడుదల చేస్తోంది. అయితే, రబీ సీజన్‌కు సంబంధించి జనవరిలో రైతు భరోసా నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ.. ఎన్నికల కారణంగా ఆలస్యమైంది. దీంతో ఆదివారం రైతుల అకౌంట్లో జమ చేయనున్నారు. రేపు మొదటి విడత నిధులను అధికారికంగా విడుదల చేస్తారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి విడతలో భాగంగా ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉన్న 70 లక్షల రైతుల ఖాతాల్లో రూ. 3,590 కోట్ల నగదు జమ కానుంది. మూడు విడతల్లో నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించి నా... ఎకరం వరకు తొలి విడతలోనే అందరు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

### ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని నరేంద్రమోదీ ఫోన్..

# ఏం మాట్లాడారంటే..



ఇరాన్: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కి యాన్ ప్రధానినరేంద్ర మోదీ ఫోన్‌లో సంభా షించారు. ఈ సందర్భంగా రంజా న,పర్షియన్ నూతన సంవత్స నౌరుజ్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు, ప్రపంచ సరఫరా గొలుసుకు ఆటంకం కలిగించే కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ప్రధాని ఖండించారు.నౌకాయానం స్వేచ్ఛగా కొనసా గాలని, నౌకామార్గాలు తెరచి ఉంచడం, వాటిని సురక్షితంగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇరాన్‌లోని భారతీయుల రక్షణకు ఆ దేశం తీసుకుంటున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. యుద్ధం మొదలైన తర్వాత ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడటం ఇది రెండోసారి అని చెప్పారు. మార్చి 12న ఓసారి ఫోన్‌లో సంభాషించిన ప్రధాని.. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంపై ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యమా ర్గాల్లోనే సంక్షోభాలను పరిష్కరించుకోవాలని ఇరాన్ అధ్యక్షుడికి సూచించారు.అనంతరం సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఖతార్, కువైట్, జోర్డాన్, మలేసియా, ఫ్రాన్స్ దేశాల అధినేతలతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు.

# ద్రవ్యోల్బణం పెరగొచ్చు

### మోదీ సర్కార్‌కు దిశానిర్దేశం లేదని రాహుల్ విమర్శ




న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు.'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు.నాలుగు రకాలుగా సామాన్యుడిపై ప్రభావంసామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) చెప్పారు.

# సిద్దిపేటకు రద్దు చేసిన నిధులు ఇవ్వు..

## లేదా ప్రజలకు క్షమాపణ చెప్పు..

### - సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు

హైదరాబాద్ : మాదేమో శ్రమ ఫలితం.. మీదేమో శిలా ఫలకమా.., ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మాది.. ప్రారంభోత్సవానికి కత్తెర మీదా అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్ధిపేట జిల్లాలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రావడానికంటే ముందు జిల్లాకు రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1070 కోట్ల నిధులను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని.. మూడు సార్లు రైతు భరోసా ఎగ్గట్టారని.. వాటన్నింటినీ రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



రాశారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలల తర్వాత సిద్దిపేట నియోజకవర్గానికి ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా వస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఇన్నాళ్లు మా నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని.. తెలంగాణ రాష్ట్రంలోనే ఈ నియోజకవర్గం లేదన్నట్లుగా వ్యవహరించారని విమర్శించారు.. ఇప్పటికీ నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం పేరిట ఇక్కడ అడుగుపెడుతున్నారని.. ఈ సందర్భంగా మా నియోజకవర్గ ప్రజల తరఫున నిన్ను కొన్ని ప్రశ్నలు అడగదలచుకునన్నానని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలమే ఈ ఫామాయిల్ ఫ్యాక్టరీ. కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరంగా మాట్లాడిన నీ చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. కోనసీమ, గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో కనిపించే ఫామాయిల్ మొక్కలను ఏ నదీ ప్రవాహం లేని సిద్దిపేట జిల్లాలో ఎలా సాగు చేశారో ఇప్పటికైనా మీకు అర్థమైందా..? అని ప్రశ్నించారు. గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే ఈ మొక్కలు పెరుగుతాయి. మంచి దిగుబడి ఇస్తాయి. కరువు పీడిత సిద్దిపేట జిల్లాలో తేమ శాతం ఎక్కడి నుండి వచ్చిందో నీ వెంట ఉండే ఇంజనీర్లను అడుగు చేశారు.

# స్కిల్ యూనివర్సిటీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

### : కవిత

హైదరాబాద్ :యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్యపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యూనివర్సిటీలో నవంబర్, 2024 నుంచి కేవలం 920 మంది విద్యార్థులు మాత్రమే శిక్షణ కోసం పేరు నమోదు చేసుకున్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు లెక్కలను యూనివర్సిటీ వెబ్ సైట్ లో ప్రచురిస్తోందని మండిప డ్డారు.మార్చి 20, 2026 నాటికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్య 68,680గా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కల్ని ఆ యూనివర్సిటీ వెబ్ సైట్ లో ప్రచురిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్ అయ్యారు. ఈ మేరకు యూనివర్సిటీ వెబ్ సైట్ లో తప్పుడు సమాచారాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే ప్రతిపక్షాల నుంచి విమర్శలు వ్యక్తం



అవుతున్న వేళ వెబ్ సైట్ ను పూర్తిగా ప్రక్షాళన చేసినట్లు స్పష్టం అవుతోంది. మార్చి 21, 2026 నాటికి వెబ్ సైట్ లో 1000 మంది విద్యార్థులు అలాగే 68,935 మంది లెర్నర్స్ సందర్శించినట్లు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రచురిస్తోంది.ఇదే విషయంపై తెలంగాణ జాగృతి నుంచి స్పష్టమైన సందేశం వచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలు పూర్తి విశ్వాసం, సమగ్రతతో పనిచేయాలని వివరి ంచింది. వెబ్ సైట్స్ లో తప్పుడు లెక్కలతో కోట్ల మంది ప్రజలను తప్పుదారి పట్టించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. ఈ మేరకు ఇలాంటి విషయాల్లో తెలంగాణ జాగృతి ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేసింది. మరోవైపు ఇదే విషయంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన అధికారిక ఇన్ స్టా ఖాతాలో పోస్టు చేశారు.అలాగే రాష్ట్రంలో కేవలం 13వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని కవిత ధ్వజమెత్తారు. తాము ప్రజా బడ్జెట్ లో లేవనెత్తిన కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో పెట్టలేదని పేర్కొన్నారు. ఈ మేరకు మైనార్టీలు, దివ్యాంగుల సంక్షేమానికి ఆశించిన స్థాయిలో బడ్జెట్ లో కేటాయింపులు లేవని తెలిపారు


### రంజాన్ సందర్భంగా కేసీఆర్‌ను

# కలిసిన చిన్ననాటి స్నేహితుడు



హైదరాబాద్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిన్ననాటి స్నేహితుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ జహంగీర్ ఎర్రవెల్లి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జుబేర్ మహమ్మద్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ వారికి రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా పలు మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో ప్రార్థనలు చేశారు.

# డొనాల్డ్ ట్రంప్ సడన్ యూటర్న్ యుద్ధ విరామం



అమెరికా:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇజ్రాయెల్ తో కలిసి ఇరాన్ పై దాడులు కొనసాగిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆశ్చర్యకరంగా యూ టర్న్ తీసుకున్నారు. యుద్ధ విరామాన్ని ప్రకటించారు. యుద్ధభూమి నుంచి 'నిష్క్ర మణ ప్రణాళిక'ను వెల్లడించారు. సైనిక లక్ష్యాలను పూర్తి చేయడానికి అతి సమీ పంలో ఉన్నామని పేర్కొన్నారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న తన పెద్ద ఎత్తున సైనిక కార్యకలాపాలను క్రమంగా తగ్గించే ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు.దీనికి సంబంధించిన సుదీర్ఘ కారణాలను ట్రూత్ సోషల్ లో పోస్ట్ చేశారు ట్రంప్. తమ విజయాలకు గీటురాయి అని భావిస్తున్న అనేక అంశాలను ఇందులో ప్రస్తావించారు. ఇరాన్ మిస్సైల్ సామర్థ్యాన్ని, రక్షణ, పారిశ్రామిక స్థావరాలను, నౌకాదళాన్ని, వైమానిక దళాన్ని పూర్తిగా ధ్వంసం చేశామని స్పష్టం చేశారు. ఇరాన్ ఎప్పటికీ అణు ఆయుధాలనుఇచ్చారు.

### తిరుమల తరహాలో గుంటూరు

# విశాఖలలో మంత్రి గుడ్ న్యూస్



అమరావతి :తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ ఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆహారభద్రతను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కీలక చర్యలను చేపడుతుందని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడిం చారు.తిరుమల తరహాలో గుంటూరు, విశాఖలో ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యా దవ్ తెలిపారు. గుంటూరు మరియు విశాఖపట్నంలలో ఆహార నాణ్యత పరీక్షల కోసం అత్యాధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.గుంటూరు, విశాఖ పట్నంలలో ఆహార పరీక్షల ల్యాబ్ లుప్రస్తుతం రాష్ట్రంలో ఆహార నాణ్యత పరీక్షల కోసం సదుపాయాల కొరత ఉండడంతో, ఆహార నమూనాలను ఇతర రాష్ట్రాలకు పంపాల్సి వస్తుందని, అయితే ఇకపై తిరుమలలో ఏర్పాటు చేసిన నమూనా ఆధారంగా గుంటూరు, విశాఖపట్నంలలో ఈ ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కొత్త ల్యాబ్ లు అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.త్వరలోనే విశాఖ, గుంటూరు ల్యాబ్స్ ఏర్పాటుఈ ల్యాబ్ లు ఎన్ ఎ బి ఎల్ ప్రమాణాలతో పనిచేసేలా ఏర్పాటు చేయబడతాయి అని ఆయన అన్నారు.విశాఖపట్నం, గుంటూరులో ల్యాబ్ లు త్వరలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, ఈ కేంద్రాలలో ఆహార నమూనాలను శాస్త్రీయంగా పరీక్షించి కల్తీ ఆహారాన్ని గుర్తిం చేందుకు సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా ఆహార భద్రతతో పాటు, ప్రజల ఆరోగ్య రక్షణ కూడా సాధ్యవ ంవుతుం దన్నారు.తిరుమల తరహాలోనే విశాఖ, గుంటూరు ల్యాబ్ తిరుమలలో కలిగిందన్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## మార్చి 22 మహబూబ బాద్ తుడుందెబ్బ జిల్లా కమిటీ ఎన్నికను విజయవంతం చేయండి

**- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ పిలుపు**





**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిస్తోందిదానిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది లంబాడీలు ఎస్టీ లు కాదు అనే డిమాండ్ పట్ల ఈ రాజకీయ పార్టీలు కూడా ఆదివాసీల పక్షాన నిలిచే పరిస్థితి లేదని అదేవిధంగా బయట సమాజం కూడా ఆదివాసీల పక్షాన నిలిచే పరిస్థితులు లేని క్రమంలో బలమైన ఉద్యమ కార్యచరణ ఆదివాసి భూభాగంలో ఆదివాసీల బలమైన పోరాట కార్యాచరణ నిర్మించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు రాష్ట్ర కమిటీ చేపడుతుంది. దీనితోపాటు అనుబంధ సంఘాలైన ఆదివాసి విద్యార్థి సంఘం ఆదివాసి మహిళా సంఘం ఎన్నిక కూడా ఉంటుందిఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన లక్ష్మీనారాయణ, పొడెం బాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజు కార్యదర్శి లు పడిగ నాగేష్ దారబోయిన రమేష్ గొగ్గల కోటయ్యలు హాజరు అవుతారు డా.మైపతి.అరుణ్ కుమార్తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ

# రైతు భరోసా నిధులు విడుదల

**- తెలంగాణ అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా రైతులు**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
భరోసా డబ్బులు జమ కానున్నాయి, యాసంగి, సీజన్ ప్రారంభం నుంచి పెట్టుబడి సహాయం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు ఈ క్రమంలోనే ఈనెల 22 నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలోని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు
వ్యవసాయ సాగు పెట్టుబ డి కోసం రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలని,రేపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్ణయించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వేదికగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం స్వయంగా బటన్ నొక్కి ఈ పథకాన్ని ప్రారంభించను న్నారు.
ఈ నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్ర ఖజా నాపై భారం



పడకుండా, అదే సమయంలో రైతు లకు సకాలంలో సాయం అందేలా ప్రభుత్వం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే మొత్తం నిధులను ఒకేసారి కాకుండా మూడు విడత ల్లో పంపిణీ చేయాలని నిర్ణయించారు. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు జమ కానుంది. తొలి విడతలో భాగంగా దాదాపు 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఒక ఎకరం వరకు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లోకి ఈ నెల 22న రూ.3,590 కోట్లు చేరనున్నాయి. ఈ విడత పూర్తయిన సరిగ్గా 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేస్తారు. రెండో దశలో సుమారు రూ.2,650 కోట్లను పంపిణీ చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందనుంది ఇక ఏప్రిల్ నెలాఖరు నాటికి మూడో విడత నిధులను కూడా ఇచ్చేసి, ఈ సీజన్ రైతు భరోసా ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేయనుంది. మొత్తంగా మూడు విడతల్లో కలిపి సుమారు రూ.9,000 కోట్లు రైతుల చేతికి అందనున్నా యి. గతంలో నిధుల విడు దల ఆలస్యమవడంతో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునిఈసారి ఎట్టి పరిస్థితుల్లో నూ ఏప్రిల్ లోపే పంపిణీ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతు కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## ముస్లింసోదరులకురంజాన్ శుభాకాంక్షలు తెలిపినమాజీ సర్పంచ్,సూర్య ప్రకాష్ రెడ్డి



**నమస్తే భారత్ ,పోర్టర్ లక్ష్మణ్,21=3=2026=**
నారాయణపేట జిల్లా ఉట్కూర్ గ్రామంలో ని ముస్లిం సోదరుల కురంజాన్ శుభాకాంక్షలు, తెలిపిన మాజీ సర్పంచ్,సూర్యు ప్రకాశ్ రెడ్డి,మరి యు మండల అధ్యక్షులు,విశ్వేశ్వర్ రెడ్డి,మరియు నాయకులు గ్రామ పెద్ద లు యువకులు ముస్లిం సోదరుల కు శుభాకాంక్షలు తెలిపారు

## ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత


**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**
**- శ్రీ శివ సీత రామాంజనేయ స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన రవీందర్ యాదవ్**




**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 21**:కేశంపేట మండలకేంద్రంలోని శ్రీ శివ సీత రామాంజనేయ స్వామి దేవాలయ నూతన ధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆదేశానుసారం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ రూ.50,116 విరాళం అందజేశారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే అంజయ్య యాదవ్ మార్గదర్శకత్వంలో, రవీందర్ యాదవ్ గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నారు.ఈ కార్యక్రమంలో కేశంపేట వార్డ్ సభ్యులు మంచి కృష్ణయ్య, గంజాయి దశరథ, సతీష్, తలసాని ప్రవీణ్ రెడ్డి, భోగ శీను, మంగలి మహేష్, నాగేష్, పులిమామిడి నగేష్, లిక్కి విజయ్, బైకన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో ఎద్దుల బండి గిరుక పోటీలను ప్రారంభించిన సర్పంచ్.అర్.నర్సిములు





**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం** ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నర్వహించిన ఎద్దుల బండి గిర్రుక పోటీలను గ్రామ సర్పంచ్.అర్.నర్సిములు ప్రారంభించారు .మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి భారీగా రైతులు తరలి వచ్చారు. భాగంగా ఈరోజు గెలిచిన రైతులు 1)మొదటి బహుమతి: ముత్యానందు ప్రైజ్ మని రూ.100002)రెండవ బహుమతి:సంటి రవికుమార్ ప్రైజ్ మని.రూ. 50003)మూడవ బహుమతి: కే.అనిల్ ప్రైజ్ మని రూ.3000 వీరు గెలిచారు.ఈ ప్రైజ్ మని ఇచ్చిన దాతలు.సర్పంచ్.అర్.నర్సిములు వార్డు మెంబర్.టి.రామంజనేయులు,గుడిగండ్ల శివ అందజేశారు. ఈ కార్యక్రమానికి వార్డు మెంబర్లు, వివిధ గ్రామల రైతులు ప్రజలు,గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం జెడ్. పి. ఎస్. ఎస్ ప్రభుత్వ పాఠశాల యందు 8వ, తరగతి చదువుతున్న పేదింటి బాలిక కర్ల శ్రీజ

**- పేదింటి విద్యార్థిని కర్ల శ్రీజ అను బాలికను అక్కున చేర్చు కుని మానవత్వాన్ని చాటుకున్న ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి**




**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకుకర్ల శ్రీజ అను పేదింటి బాలిక చదువుకు సహాయం అందజేశారు పేదరికం చదువుకు అడ్డం కాకూడదు అని పుస్తకాలు, దుస్తులు, పాఠశాలకు రావడానికి సైకిల్ అలాగే 50 కేజీల బియ్యం పంపిణీచేశారుసాటి మనిషికి



సహాయమే నిజమైన మానవత్వంకర్ల శ్రీజ చదువులో కూడా తరగతిలోనే టాప్ విద్యార్థి అని, తన చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డం కాకూడదు పేదింటి బిడ్డకు అండగా నిలబడి, దాతృత్వాన్ని చాటుకున్న కళ్యాణి తేది: 20.03.2026 శుక్రవారం ములుగు జిల్లా, ఏటూరునాగారం మండల కేంద్రంలోని జెడ్.పి.ఎస్.ఎస్. ప్రభుత్వ పాఠశాల యందు 8వ తరగతి చదువుతున్న పేదింటి బాలిక కర్ల శ్రీజ అను బాలికను ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి అక్కున చేర్చుకుని, అండగా నిలబడి, పేదరికం చదువుకు అడ్డం కాకూడదని, పాఠశాలకు రావడానికి సైకిల్, చదువుకోవడానికి పుస్తకాలు, దుస్తులు, అలాగే 50 కేజీల బియ్యని పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భముగా రేగ కళ్యాణి మాట్లాడుతూ ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల యందు 8వ తరగతి చదువుతున్న కర్ల శ్రీజ అనే విద్యార్థిని కుటుంబం చాలా పేద కుటుంబం అని, తండ్రి మరణించారని, తల్లి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించలేకపోతున్నది అని తెలిసి, వెంటనే చలించిపోయానని, పేదరికం ఎప్పుడూ చదువుకు అడ్డం కాకూడదని, వెంటనే ఆ విద్యార్థినికి పాఠశాలకు రావడానికి సైకిల్, చదువుకోవడానికి పుస్తకాలు, వేసుకోవడానికి నాలుగు జతల దుస్తులు, వారి కుటుంబానికి నెలకు సరిపడ 50 కేజీల బియ్యం అందించానని అన్నారు. అలాగే ఆ బాలికకు అండగా ఉండి భవిష్యత్తులో ఆమె చదువుకు ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు చేసిన సహాయమే నిజమైన సంతోషాన్ని ఇస్తుంది అని అన్నారు. కర్ల శ్రీజ అనే విద్యార్థి మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత హోదాలో నిలవాలని, ఏటూరునాగారం మండలానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిటమట రఘు, రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్, ఆత్మ డైరెక్టర్ సయ్యద్ ముస్తఫా, మేడారం డైరెక్టర్ గీకురు భాగ్య, మండల నాయకులు గంపల శివ తదితర నాయకులు పాల్గొన్నారు

# గోపాల్స్ గో యాత్ర 2026 మిషన్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ప్రారంభిస్తోంది



**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 21**:స్థానిక దేశీ గోవులను రక్షించడం గ్రామీణ జీవనోపాధిని స్థిరంగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తున్న గోపాల్స్ సంస్థ, గో యాత్ర ను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో మార్చి 14 నుండి మార్చి 22, 2026 వరకు నిర్వహిస్తోంది.ఈ యాత్ర యొక్క ప్రధాన లక్ష్యాలు అవగాహన కల్పించడం.సహజ వైద్యం, పర్యావరణ పరిరక్షణ, సహజ వ్యవసాయం,సహజ జీవన విధానం ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత గ్రామాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం గోమయ ఆధారిత ఉత్పత్తుల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం గోపాల్స్ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం గో చేతన






ఉద్యమాన్ని బలోపేతం చేయడం మరియు గో గ్రామాలు (గోవుల ఆధారిత గ్రామాలు) అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడం. ఇది పర్యావరణ సమతుల్యత, సాంప్రదాయ జ్ఞానం మరియు గ్రామీణ సాధికారతకు దోహదం చేస్తుంది.ఇందులో భాగంగా మోతీగనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ సార్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ సహజ జీవన విధానం, గో అధరిత వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, సహజ వైద్యం అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. శ్రీ జగద్గురు పంచాచార్య వీరశైవ ఆగమ పాఠశాల కిషన్ నగర్ లో వేదం చదివే విద్యార్థులకు శ్రీశ్రీ సంగయ్య గురువు ఆధ్వర్యంలో గోమయ్య భస్మం తయారు చేయు విధానం గురించి నేర్పిస్తూ విరిజ హోమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గోపాల్స్ సంస్థ అధ్యక్షులు శ్రీరామసుబ్రహ్మణ్యం, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు గద్దల మల్లేష్ తోట శివశంకర్ మరియు శివాజీ యూత్ మోతీగనాపూర్ పాల్గొనడం జరిగింది.

## వృక్షారోపణకు సేవ చేస్తున్న వెంకన్నకు పూర్వ కలెక్టర్ నుంచి సహాయం

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం పరిధిలోని శ్రీనివాస గుట్ట వద్ద వృక్షారోపణకు విశేషంగా కృషి చేస్తున్న పిట్టల వెంకన్నకి, పూర్వ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, బదిలీపై వెళ్లే సందర్భంలో తమ సొంత నిధుల నుంచి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించగా, ఆ మొత్తాన్ని శుక్రవారం పిట్టల వెంకన్న కి అందజేశారు. పాండురంగపురం గ్రామానికి చెందిన పిట్టల వెంకన్న పాల్వంచలోని శ్రీనివాస గుట్టపై భక్తులకు సేవగా అనేక వృక్షాలను నాటి సంరక్షిస్తున్నారు. గుట్టకు వచ్చే భక్తులకు మొక్కలు అందించేందుకు నర్సరీ ఏర్పాటు చేయాలని ఆయన సంకల్పించారు. ఈ నర్సరీ ఏర్పాటుకు అవసరమైన మొక్కల కొనుగోలు, పెంపకం, తోటపని పరికరాలు కొమ్మల ద్వారా



పెంచే మొక్కలు కోసం ప్రోత్సాహకంగా ఈ సహాయం అందించబడింది. ఈ సందర్భంగా, భక్త సమాజ మండలి అధ్యక్షులు ఊకె భద్రయ్య గారు, ఆరుట్ల లక్ష్మణాచారి సేవా ట్రస్టు సెక్రటరీ మరియు భక్త సమాజ మండలి సహాయ కోశాధికారి ధనకోటి వెంకటేష్ ఆ మొత్తాన్ని పిట్టల వెంకన్నకి అందజేశారు.ఈ సహాయంతో శ్రీనివాస గుట్ట వద్ద నర్సరీ ఏర్పాటు చేసి భక్తులకు మొక్కలు అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొండా సురేఖ





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మరియు పట్టణ సమగ్ర అభివృద్ధిపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలోని తన ఛాంబర్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జాటోత్ రామ్ చంద్ర నాయక్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. "భద్రాచలం పునర్నిర్మాణం మరియు పునరుజ్జీవనం" ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం దేశవ్యాప్తంగా భక్తుల విశ్వాసానికి నిలయమని, ఆలయం, పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యాత్రికుల సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పార్కింగ్ సదుపాయాలు, రహదారుల విస్తరణ, పరిశుభ్రత పరిరక్షణ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. మాడ వీధుల అభివృద్ధి, కల్యాణ మండప నిర్మాణం, రామవనం అభివృద్ధి, డిజిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, తాగునీటి సరఫరా, శుభ్రమైన మరుగుదొడ్ల ఏర్పాటు వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. కల్యాణ మండపాన్ని ఆకర్షణీయంగా అలంకరించడంతో పాటు లైటింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను సమృద్ధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఇతర అధికారులు, ప్రాజెక్ట్ రూపకర్తలు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# "ఈద్గా వద్ద రమదాన్ శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు"



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:**
కేసీఆర్ కాలనీ ఈద్గా కార్యక్రమంలో విచ్చేసిన ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ పోలీసులు సీఐ నాగరాజు , ఎస్ఐలు రామకృష్ణ , స్వప్న...
ఈ పర్వదినాన సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ...రమదాన్ ఇస్లామీయ చంద్రమాస పంచాంగంలో తొమ్మిదవ నెల. పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే ...రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం అని తెలిపారు.. అనంతరం అక్కడికి వచ్చిన చిన్నపిల్లలతో కలిసి ఫోటోలు దిగి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు....

# టేకులపల్లి మండలంలో మిన్నంటిన రంజాన్ సంబరాలు- మత సామరస్యానికి ప్రతీకగా సామూహిక ప్రార్థనలు

**నమస్తే భారత్:టేకులపల్లి,మార్చి 21**
భక్తి,క్రమశిక్షణ,త్యాగ నిరతికి ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) పండుగను టేకులపల్లి మండలంలో ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరుపుకున్నారు.నెల రోజుల పాటు సాగిన కఠిన ఉపవాస దీక్షల (రోజా) అనంతరం,పండుగ రోజు ఉదయాన్నే టేకులపల్లి,బేతంపూడి దర్గాలు మరియు మండల వ్యాప్తంగా ఉన్న వివిధ మసీదులలో వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రత్యేక నమాజ్ నిర్వహించారు.ఈ ఏడాది రంజాన్ వేడుకలు ఒక సామాజిక ఉత్సవంగా నిలిచాయి.తెల్లని సాంప్రదాయ దుస్తులు ధరించిన అబాలగోపాలం నమాజ్ కోసం తరలివచ్చారు.ప్రార్థనల అనంతరం మత పెద్దలు రంజాన్ మాసం విశిష్టతను,ఖురాన్ అవతరణ నేపథ్యాన్ని వివరించారు.ఈ పండుగ మనకు బోధించే ప్రేమ,దయ,సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని,అలాగే లోక కల్యాణం కోసం,దేశ శాంతి సౌభాగ్యాల కోసం ప్రార్థించారు.నమాజ్ ముగిసిన వెంటనే ముస్లిం సోదరులు ఒకరినొకరు'ఈద్ ముబారక్' తెలుపుకుంటూ ఆత్మీయంగా అలింగనం చేసుకున్నారు.ఇది వారిలో ఉన్న సోదరభావాన్ని,ఐక్యతను చాటిచెప్పింది.రంజాన్ పండుగలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న'జకాత్'(దానధర్మాలు) ఆచారాన్ని పాటిస్తూ,పేదవారికి ఆహారం,వస్త్రాలు పంపిణీ చేశారు.ఆకలి బాధను తెలుసుకుని,ఇతరులకు సహాయపడాలనే పండుగ ముఖ్య ఉద్దేశ్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అలాగే,ప్రతి ఇంట ఘనంగా తయారు చేసిన'షీర్ ఖుర్మా'(సేమియా పాయసం)మరియు ఇతర తీపి పదార్థాలను





స్నేహితులు,బంధువులు,మరియు ఇతర మతస్థులకు పంపిణీ చేశారు.ఈ విందులో హిందూ సోదరులు కూడా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగను జరుపుకోవడం మండలంలో మత సామరస్యానికి అద్దం పట్టింది.పండుగ సందర్భంగా టేకులపల్లి మరియు బేతంపూడి చారిత్రక దర్గాలలో భారీ సామూహిక ప్రార్థనల కోసం కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు బృందాలు కూడా మోహరించాయి.మండలానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు,అధికారులు కూడా దర్గాలను సందర్శించి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# టీజీ ,వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి





**తుగ్గలి మార్చి 21 (నమస్తే భారత్):**–పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి బిజెపి పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ నాయకులు టీజీ వెంకటేష్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి పత్తికొండ నియోజకవర్గం బిజెపి పార్టీ అభివృద్ధి గురించి పలు విషయాలు మాట్లాడినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలిపారు దానికి సానుకూలంగా టీజీ వెంకటేష్ స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు సునీల్ రెడ్డి అనిల్ రెడ్డి మహీంద్రా రెడ్డి బెస్త రమేష్ మాధవ్ రెడ్డి పాల్గొన్నారు

# 3.4.వార్డు లో తాగునీటి సమస్యను పైప్‌లైన్ పనులు.పూర్తి

**చైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్ల చొరవతో యుద్ధప్రాతిపదికన**

**వార్త ప్రతిక :-మరిపెడ**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 3వ మరియు 4వ వార్డుల ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల మున్సిపాలిటీలో కొత్తగా చేపట్టిన సైడ్ డ్రైనేజీ (కాలువల) నిర్మాణ పనుల కారణంగా పాత తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమయ్యాయి. దీనివల్ల గత కొన్ని రోజులుగా ఈ రెండు వార్డుల్లో తీవ్ర నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.?అధికారుల సత్వర స్పందనఈ సమస్యను గుర్తించిన 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న చైర్‌పర్సన్, సానుకూలంగా స్పందించి అమృత్ జెల్ పైప్‌లైన్ పథకం కింద.యుద్ధప్రాతిపదికన నిధులను మంజూరు చేయించి, నూతన పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు.?అహర్నిశలు శ్రమించిన ప్రజాప్రతినిధులు?పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి కావడంలో 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము కీలక పాత్ర పోషించారు ప్రజలకు నీటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఆయన రేయింబవళ్లు, అపరాత్రి అని కూడా చూడకుండా క్షేత్రస్థాయిలో ఉండి పనులను



పర్యవేక్షించారు.ఈ క్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ పానగతు రాములు కూడా పూర్తిస్థాయిలో. సహకరించి.పనులు వేగవంతం కావడానికి తోడ్పడ్డారు.హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు.ప్రస్తుతం పైప్‌లైన్ పనులు పూర్తయి, నీటి సరఫరా పునరుద్ధరించబడటంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు. మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము 3వ వార్డు కౌన్సిలర్ పానగతు రాములు మున్సిపల్ కమిషనర్ మరియు మిషన్ భగీరథ సిబ్బందికి.?స్థానిక ప్రజలు మరియు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ఇంత త్వరగా సమస్య పరిష్కారమైందని వారు కొనియాడారు.

# 23న టేకులపల్లి,గోల్యతండా సంత బహిరంగ వేలం



**నమస్తే భారత్:టేకులపల్లి,మార్చి 21** మండల పరిధిలోని టేకులపల్లి మరియు గోల్యతండా గ్రామ పంచాయతీల ఉమ్మడి వారపు సంత నిర్వహణ కోసం ఈనెల 23వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు సర్పంచ్‌లు బోడ బాలు నాయక్,లకావత్ నాకా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఒక సంవత్సరం కాలపరిమితికి గాను నిర్వహించే ఈ వేలం పాట గత సంవత్సరం టేకులపల్లి గ్రామపంచాయతీ లో జరగగా ఈ సారి సోమవారం ఉదయం 10 గంటలకు గోల్యతండా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతుందని వారు పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం వేదిక మార్పు ఉంటుంది.వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వేలం దారులు ?50,000/–(యాభై వేల రూపాయలు)ముందస్తు డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేలం నిర్వహించబడుతుందని,వేలం దారులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# తల్లి లాంటి అడవిని కాపాడుకుందాం!


**- ఈ బయ్యారంలో ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించిన అటవీ శాఖ అధికారులు**






**నమస్తే భారత్:భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలలో ఫారెస్ట్ అధికారులు సిబ్బంది ప్రపంచ అడవి దినోత్సవం సందర్భంగా అవగాహన బైక్ ర్యాలీ, ప్రదర్శనలు నిర్వహించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అంటూ నినాదాలు చేస్తూ పరిసరాల అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవులు ప్రకృతి సమతుల్యతకు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని అధికారులు సూచించారు. ఈ బయ్యారం అటవీశాఖ అధికారి తేజస్విని ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ఫారెస్ట్ అధికారులు,, పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
జిల్లాలోనిన్న కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన కారణంగా జరిగిన పంట నష్టాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాల్వంచ మండలం పాయకారి యానం బైలు , రాజాపురం గ్రామాల్లో మక్కజొన్న పంటను సందర్శించి నష్టం స్థాయిని అంచనా వేశారు. ప్రాథమికంగా 7 గ్రామాల్లో 190 మంది రైతులకు చెందిన సుమారు 265 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.

## కాటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు ను.. ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు ను.. ఘనంగా సన్మానించిన



పదవ వార్డు మెంబర్ మహమ్మద్ షాహేద -రాజాక్ రంజాన్ పండగ సందర్భంగా ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన దిడ్డి మోహన్ రావు ను ఉప సర్పంచ్ గా ఎన్నికైన పాలకుర్తి బాబును శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ దిడ్డి మోహన్ బాబు మాట్లాడుతూ. కాటపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని కటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సజ్జు రహిమాన్ మజ్జు తదితరులు పాల్గొన్నారు.

## కాటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్ రావును ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు ను ఘనంగా సన్మానించినారు

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
పదవ వార్డు మెంబర్ మహమ్మద్ షాహేద -రాజాక్ రంజాన్ పండగ సందర్భంగా ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన దిడ్డి మోహన్ రావు ను ఉప సర్పంచ్ గా ఎన్నికైన పాలకుర్తి బాబును శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం సర్పంచ్ దిడ్డి మోహన్ బాబు మాట్లాడారు

కాటపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని కటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారుఈ కార్యక్రమంలో మహమ్మద్ సజ్జు రహిమాన్ మజ్జు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి**
హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో, పూజారులు, అధికారులు. ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణ అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించిన సీఎం. ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పూర్తిగా ఆగమశాస్త్రానుసారం అభివృద్ధి పనులు నిర్వహించాలని సూచించిన సీఎం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా ప్రణాళికలుండాలని తెలిపిన ముఖ్యమంత్రి. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించి అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం. గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని ఘాట్స్ నిర్మాణం, అభివృద్ధి ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి.

2027 మార్చి 31 నాటికి తొలిదశ అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు లక్ష్యంగా పనిచేయాలని సూచించిన సీఎం. పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులు పూర్తి చేసేందుకు ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి.

## బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు నగదు బహుమతి.

**గుర్రంపూడ్, మార్చి 21:** మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 9వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు నగదు బహుమతి అందజేశారు. శనివారం పోటీలు ముగియడంతో బహుమతి ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 20 జట్లు పాల్గొ నగా.. వెలుగు సత్యనారాయణ, పాతనబోయిన భాస్కర్ జంట మొదటి బహుమతి గెలుపు పొందింది.మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న ప్రథమ విజేతలకు రూ. 10,016 అందజేశారు. ద్వితీయ విజేతలుగా నిలిచిన చలమల్ల మనోహర్, వడ్డేగోని సైదులుకు గుర్రంపోడు గ్రామ ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి రూ.6,016 ప్రదానం చేశారు. తృతీయ విజేతలు బైరు కోటేశ్వరరావు, మహేష్ జంటకు బొడ్డుపల్లి జగదీష్ రూ.4,016 అందజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవంలో గ్రామ పెద్దలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ -పాలకవర్గం

**హుజూర్నగర్ : మార్చి 21,** :సూర్యపేట జిల్లా హుజూర్నగర్ పట్టణ ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్( ఈద్ -ఉల్- ఫితర్ ) పండగ శుభాకాంక్షలు. క్రమశిక్షణ, దాన గుణం, సహనానికి ప్రతీక ఈ రంజాన్ మాసం. అల్లాహ్ దీవెనలతో అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటున్నాను. హుజూర్నగర్ పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు విరమించి జరుపుకునే ఈద్ పండుగ సమాజంలో సోదరభావాన్ని శాంతిని పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. గంగా- జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సంపత్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్, కౌన్సిలర్ కవిత, బాబు రావు. నల్గొండ సుజాత వినాదు తదితర పాలకవర్గం పాల్గొని మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.. ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న ముస్లిం మైనార్టీ సోదరులు సయ్యద్ రఫీ, మేస్త్రి, షఫీ, టిడిపి అలీ బాబా, సొహెల్, జిలాని, మజీద్, జానీ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ మహిళలపై కులోన్మాద దాడులు, హత్యలు అరికట్టాలి

**- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు..**

**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మార్చి 21** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్ పేట్ మండలపరిధిలో కులహత్యకు గురైన ఆత్రం సమ్మక్క కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గోండ్వానా కోయ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధుకర్ అద్యక్షతన పెంచికల్ పేట్ మండల కేంద్రములోని యస్సీ కమ్యూనిటీ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ...ఆత్రం సమ్మక్క కులోన్మాద హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి దర్యాప్తు చేసి న్యాయం చేయాలని,ఆదివాసులపై ఆదివాసేతరుల దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఆత్రం సమ్మక్క కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఆదివాసీ మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం చేయడంతో పాటు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళలపై వరుస అత్యాచారాలు,అక్రమ రవాణా కేసులు పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.భాదితులకు సత్వరం న్యాయం చేసేందుకు పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆత్రం సమ్మక్క హత్యపై న్యాయ పోరాటం కొనసాగించేందుకు,2026మార్చి 23న జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ -చలో కలెక్టరేట్ కార్యాలయం తీర్మానం తో పాటు ఈ కింది డిమాండ్లపై తీర్మానాలు చేశారు.



**తీర్మానాలు:**
- ఆత్రం సమ్మక్క కులోన్మాదహత్య దర్యాప్తుకై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి.
- నిందితుడు కెల్కారి జలపతి మరియు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను తక్షణం అరెస్టు చేసి విచారించాలి.
- బాధిత కుటుంబానికి ?25 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.ఐదు ఎకరాల భూమి తక్షణం మంజూరు చేయాలి.
- ఆదివాసీ మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలి.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ కార్యక్రమంలో బాధితురాలి తల్లిదండ్రులు, గోండ్వానా కోయ సంక్షేమ సంఘం నాయకులు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్),కొలాం వార్ సేవా సమితి,మన్నెవార్ సేవా సమితి,రాజ్ గోండు సేవా సమితి, తెలంగాణ జన సమితి, అంబేద్కర్ యువజన సంఘం,పి.ఎస్.యు,ఆయా గ్రామాల సర్పంచులు,మాజి జెడ్పిటిసీ,యంపిటీసీ లు,తెగ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారని గొండ్వాన కోయ సంక్షేమ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధుకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మద్నూర్,డోంగ్లిలో శనగ కొనుగోలు కేంద్ర ప్రారంభించిన

**:-ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు**

**మద్నూర్: మార్చ్ 21, :**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మద్నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రం డోంగ్లి మండల కేంద్రంలో అక్కడి సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వ్యవసాయ రైతులు పండించిన శనగ పంటను మద్దతు ధర కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకోవాలని, ప్రవేటు వ్యాపారులకు అమ్ముకొని మోసపోవద్దని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు శనగ పంట రైతులను కోరారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:- రైతు శ్రేయస్సు కోసమే మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. ప్రైవేట్ పరంగా శనగ పంట క్వింటాలుకు 5100 ఉన్నట్లు తెలుస్తోందని, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు శనగ పంట రూ.5875 ఉందని అన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేకు అతి సన్నితుడైన సాయి పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేష్, పటేల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ గంగాధర్, మద్నూర్ స్థానిక సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతు యాదవ్, మద్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి గోపి, మద్నూర్ డోంగ్లి సింగిల్ విండోలా పర్సన్ ఇంచార్జ్ సిహెచ్ లక్ష్మీనారాయణ, మద్నూర్ సింగిల్ విండో సెక్రెటరీ గంగాధర్, మద్నూర్ ఎఫ్ పి ఓ చైర్మన్ గోపాల్, మద్నూర్ మార్కెట్ కమిటీ సెక్రటరీ మార్కెట్ కమిటీ సూపర్వైజర్లు సింగిల్ విండోల సిబ్బంది శనగ పంట రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తి మార్గమే ముక్తి మార్గం

**-దేవుడిపై నమ్మకం ఉంచండి**
**-భగవంతుడే అన్నీ చూస్తాడు**
**-పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్**

**జుక్కల్: మార్చ్ 21,** :కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం వజ్రాఖండి గ్రామ ప్రవచన కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి %డ% దేగల్ మాడి ఆశ్రమ పీఠాధిపతి) గ్రామం చిల్లపల్లి కుప్పానగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి గ్రామ పురవీధుల నుండి నిండు హారతులతో, ఊరేగింపుగా మహిళా మూర్తులు దైవ నామస్మరణతో మహారాజుని స్వాగతం పలికారు. ప్రవచన కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ మాట్లాడుతూ:- మనము దేవుడిపై నమ్మకం ఉంచి భక్తితో కొలవాలని అన్నారు. ఆ భక్తి మార్గమే ముక్తి మార్గమని స్వామీజీ పేర్కొన్నారు. అందరిని కాపాడే వాడు ఆ భగవంతుడని, ఆ భగవంతుడిపై నమ్మకం ఉంచాలని వివరించారు. దీనిలో భాగంగా అప్పాజీ ప్రవచనాలు చెప్పుతూ భూమిపై ఉన్న జనులందరినీ భగవంతుడే అన్నీ చూస్తాడని, అందరినీ కాపాడుతాడని పేర్కొన్నారూ . అందుకోసమే భగవంతుడు అవతారాలుగా భూమిపై అవతరించి మానవాళికి భక్తి అంటే ఏంటో తెలియపరిచరాని అన్నారు. త్రేతాయుగంలో రామావతారంలో భూమిపై వెలిసిన భగవంతుడు రాముడు - ఆంజనేయుడు మధ్య ఉన్న అనుబంధం అందరి మధ్య సాగాలని, అదే అసలైన ముక్తి మార్గమని అన్నారు. విఠలేశ్వరుని పై అపార భక్తి ప్రవక్తులతో కొలిచిన భక్త తుకారం కూడా భక్తి ఏంటో నిరూపించారని తెలిపారు. తన పాటల ద్వారా దేవుడిపై నమ్మకం ఉంచి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించారన్నారు. భక్తి తద్వారానే ముక్తి లభిస్తుందని ఆనాడు ఊరురా తిరుగుతూ ప్రవచనాలు ఇచ్చారని అప్పాజీ పేర్కొన్నారు. ఇలాంటి భక్తి ప్రవక్తులతోనే నేటి మానవాళి అలవర్చుకోవాలని సూచించారు.ఎవరిని చులకన చూడొద్దు..

సమాజంలో అందరినీ సమానంగా చూడాలని, ఎవరిని చులకన చేయవద్దని ప్రవచించారు. నేటి కలియుగంలో ఒకరు మరొకరిపై నమ్మకం లేకుండా సాగుతున్నారని, అలాంటిది దారిని వదిలి భక్తి మార్గం వైపు పయనించాలని సూచించారు. ఈ ప్రవచన కార్యక్రమానికి వజ్రకండి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా ప్రజానీకం పెద్ద సంఖ్యలో విచ్చేశారు.





# 'అది గరికపాటి మనసులోని విషం'.. బడి పిల్లల తిండి వ్యాఖ్యలపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఫైర్



హైదరాబాద్ : ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం పెను దుమారాన్ని రేపిన సంగతి తెలిసిందే. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టడమే కాకుండా, పాఠశాలకు వచ్చే పిల్లలను శోభనపు పెళ్ళికొడుకులతో పోల్చడం తీవ్ర విమర్శలకు దారితీసింది. విద్యార్థులు చదువు కోసం కాకుండా కేవలం ఉచిత భోజనం కోసమే బడికి వస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లా డటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. తాజాగా ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా అత్యంత ఘాటుగా స్పందిం చారు.'గరికపాటి తన మనసులో ఉన్న కుసంస్కారాన్ని బయటపెట్టారని, ఈ సమాజంలోని ఆధిపత్య వర్గాలకు, మేధావులకు తరతరాలుగా పేదవారి చదువు, వారు తినే తిండిపై ఇలాంటి చులకన భావమే ఉంటుందని ఆయన మండిపడ్డారు. గరికపాటి లాంటి వారు గడ్డి మాటలు మాట్లాడుతుంటే, ఆయన ప్రవచనాలకు చప్పట్లు కొడుతున్న మూర్ఖులను చూస్తుంటే జాలి వేస్తోందని ఆర్.ఎస్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న రాజకీయ వివక్షను కూడా ప్రవీణ్ కుమార్ ఎత్తిచూపారు. మొన్న దళిత ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటిపై దాడి చేసిన బండి సంజయ్ మరియు బీజేపీ గ్యాంగ్, ఇప్పుడు బ్రాహ్మణ వర్గానికి చెందిన గరికపాటి ఇంటికి వెళ్తారా? అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు కూడా గరికపాటిపై కేసులు పెట్టరని, జాతీయ బాలల హక్కుల సంఘం లేదా మానవ హక్కుల సంఘం ఆయనను కనీసం పిలిచి అడగవని విమర్శించారు. పేద పిల్లలు పోషకాహారం అందక అస్థిపంజరాలుగా మారి, బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీల జెండాలు మోసే రోబోలుగా మిగిలిపోవాలని వారు కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. గరికపాటి లాంటి వ్యక్తులపై కేసులు పెట్టి చంచల్‌గూడ 'అండా' సెల్‌లో వేసినప్పుడే తెలుగు రాష్ట్రాల్లో నిజమైన విజ్ఞానం వికసిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పేదరికం, వివక్ష ఈ దేశంలో నేటికీ పోకపోవడానికి గరికపాటి లాంటి వారి ఆలోచనలే కారణమని, అందుకే రోహిత్ వేముల లాంటి వారు బలవుతున్నారని' ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. గరికపాటి తన మనసులో మాటను చెప్పాడు. నిజానికి ఈ సమాజంలో చాలా మంది ఆధిపత్య వర్గాల పెద్దలకు-మేధావులకు తరతరాలుగా పేద వారి చదువులు, తినే తిండి మీద గరికపాటి లాంటి చులకన భావమే ఉంటూంది.

## కడియం శ్రీహరికి మల్కాపూర్‌లో నిరసన సెగ.. మొక్కల గురించి కాదు.. హామీలపై మాట్లాడాలని మహిళల మండిపాటు



మల్కాపూర్: స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నిరసన సెగ తగిలింది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యల గురించి వదిలేసి, మొక్కల గురించి మాట్లాడటంపై మల్కాపూర్ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్ని కలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హా మీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని నిల దీయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కడి యం శ్రీహరి బొమ్మకు వినతి పత్రం సమ ర్పించారు. మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ. 2,500 గురించి ఎందుకు మా ట్లాడటం లేదని ఈ సందర్భంగా కడియం శ్రీహరిని మహిళలు నిలదీశారు. ఆడబిడ్డలు పెళ్లి చేసుకుంటే ఇస్తానన్న తులం బంగారం, రైతు భరోసా గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్న సమయంలో మల్కాపూర్ గ్రా మాన్ని మండలం చేస్తానని హామీ ఇచ్చిన సం గతి గుర్తుచేశారు.

## జీవన్ రెడ్డి ఇంటికి మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి.. బుజ్జగింపులు షురూ..



హైదరాబాద్ : కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డికి బుజ్జగింపులు మొదల య్యాయి. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయ నతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరా యింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయ కులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించు కోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నట రాజన్ ఆహ్వానించారు. కానీ ఇవాళ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటి ంగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమ ంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఇవాళ ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, రెడ్డి వెళ్లారు.

# పిల్లల తిండిపై గరికపాటి సంచలన వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో నెటిజన్ల ఫైర్

హైదరాబాద్ : ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారాన్ని రేపుతున్నాయి. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ క్రమంలో ఆయన పాఠశాలకు వచ్చే పిల్లలను "శోభనపు పెళ్ళికొడుకులతో" పోల్చడం తీవ్ర విమర్శలకు దారితీసింది. విద్యార్థులు చదువు కోసం కాకుండా కేవలం ఉచిత భోజనం కోసమే బడికి వస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు తమకు కావాల్సిన వస్తువులను స్వయంగా సమకూర్చుకుంటేనే వారికి చదువుపై శ్రద్ధ ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చే కోడిగుడ్ల లెక్కలు చూసుకోవడానికే ఉపాధ్యాయుల సమయం సరిపోతోందని గరికపాటి చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోశాయి. దీనిపై సామాజిక మాధ్యమాల్లో స్పందించిన నెటిజన్లు, గరికపాటికి పేదరికంపై కనీస అవగాహన లేదని మండిపడుతున్నారు. కనీసం ఒక పూట తిండి దొరుకుతుందనే ఆశతో బడికి వచ్చే నిరుపేద చిన్నారులను అంత అమానవీయంగా పోల్చడం ఒక పండితుడికి తగదని పలువురు అభిప్రాయపడుతున్నారు. డ్రాపౌట్స్ తగ్గించడానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి మంచి పథకాన్ని



కించపరచడం గరికపాటి అజ్ఞానానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


# అవి చూశాక ఎంతో బాధనిపిస్తోంది.. సీపీ సజ్జనార్ ఎమోషనల్ పోస్ట్



హైదరాబాద్ : అరచేతిలో ఇమిడిపోయే స్మార్ట్‌ఫోన్.. నేడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగాక, అపరిచితులతో ఏర్పడుతున్న పరిచయాలు యువతులను ఊహించని ప్రమాదాల్లోకి నెట్టేస్తున్నాయని, ఇటీవల తన దృష్టికి వచ్చిన కొన్ని కథనాలు చూశాక మనసు కలిచివేసిందని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన యువతకు, తల్లిదండ్రులకు పలు కీలక సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు సినీ నటుల లేదా అందమైన యువకుల ఫోటోలను నకిలీ ఖాతాలకు డీపీలుగా పెట్టుకుని అమ్మాయిలకు ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతున్నారని సజ్జనార్ వివరించారు. "వారి మాయమాటలను గుడ్డిగా నమ్మి కొందరు ఆడపిల్లలు తమ వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంచుకుంటున్నారు. కానీ, ఆ క్షణం నుంచే ఆ అపరిచితులు రాక్షసుల్లా మారిపోతున్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలతో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతూ.. డబ్బులు కావాలని, భౌతికంగా కలవాలని వేధిస్తున్నారు. పరువు పోతుందన్న భయంతో ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేక, తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తూ కొందరు ప్రాణాలు సైతం తీసుకుంటున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భయం వద్దు.. పోలీసుల అండ ఉంది!: వేధింపులు ఎదుర్కొంటున్న ఆడపిల్లలకు సజ్జనార్ ఒక సోదరుడిలా, ఒక తండ్రిలా భరోసానిచ్చారు. "ఆన్‌లైన్‌లో సమస్య ఎదురైతే అస్సలు భయపడకండి. సైబర్ నేరగాళ్ల బ్లాక్‌మెయిలింగ్‌కు లొంగిపోయి ప్రాణాలు తీసుకోవద్దు. వెంటనే ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు లేదా స్నేహితులకు చెప్పండి. ఏమాత్రం సంకోచించకుండా డయల్ 100కు కాల్ చేయండి. మీకు అండగా పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారు" అని ఆయన భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో సమయం గడుపుతూ, వారు ఆన్‌లైన్‌లో ఎవరితో మాట్లాడుతున్నారో గమనిస్తూ ఉండాలని సూచించారు.

నకిలీ ప్రొఫైళ్లు, వీపీఎన్‌లు వాడితే పోలీసులకు చిక్కమని భ్రమపడే సైబర్ నేరగాళ్లకు సీపీ గట్టి హెచ్చరిక జారీ చేశారు. "మీరు ఎక్కడ దాక్కున్నా సరే, సాంకేతిక పరిజ్ఞానంతో మిమ్మల్ని పట్టుకొచ్చి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరు" అని ఆయన స్పష్టం చేశారు. ఆడపిల్లలు ఆన్‌లైన్‌లో అప్రమత్తంగా ఉంటూ, అన్యాయం జరిగితే ధైర్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. అరచేతిలో ఇమిడిపోయే స్మార్ట్‌ఫోన్.. ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోంది. సోషల్ మీడియా వినియోగం పెరిగాక నెట్టేస్తున్నాయి.


## మూడు రోజుల కిందట భార్య.. ఇప్పుడు భర్త.. కరీంనగర్ టూటౌన్ ఎస్సై ఆత్మహత్య




కరీంనగర్ : కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 18వ తేదీన చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రశేఖర్.. ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో ఉరివేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేటకు చెందిన దివ్య(30)కు 2016లో దేసు చంద్రశేఖర్‌తో వివాహమైంది. ప్రస్తుతం వీరు కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్‌లో ఉంటుండగా.. చంద్రశేఖర్ టూటౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కొడుకులు. చంద్రశేఖర్ రోజుమాదిరిగా మంగళవారం ఇద్దరు పిల్లలను పాఠశాలలో వదిలి డ్యూటీకి వెళ్లాడు. కాగా దివ్య కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆమె గన్నేరుపూలు, ఆకులు మిక్సీ చేసుకొని తాగింది. విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పింది. సమాచారం తెలిసిన భర్త దివ్యను హైదరాబాద్‌లోని హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, దివ్య మృతికి చంద్రశేఖర్ కారణమని.. ఆమె అంత్యక్రియల సందర్భంగా ఎస్సైపై సీతంపేట గ్రామస్తులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ దాడిని దివ్య తండ్రి అడ్డుకోవడం గమనార్హం.

# మరో రైతును బలిగొన్న రైతు ద్రోహి రేవంత్ సర్కారు.. వెక్కివెక్కి ఏడ్చి ఆత్మహత్య చేసుకున్న రైతన్న తుడుం గణపతి..


ఆదిలాబాద్ : రాబందు రేవంత్ రెడ్డి పాలనలో రైతులు పిట్టల్లా రాలుతున్నారు. రైతుబంధు సరిగా ఇవ్వక, సాగునీరు ఇయ్య చేతగాక, ఎరువులు సరిగా సరఫరా చేయక, పంటకు నష్టపరిహారం ఇయ్యక, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించక రైతు ద్రోహి రేవంత్ సర్కారు రైతన్నలను దెబ్బమీద దెబ్బ కొడుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోక, అకాల వర్షాలతో పంట దిగుబడి సరిగా రాక, పండిన పంటను కొనేవాడు లేక, సాగు భారమైపోయి, అప్పులు కుప్పల్లా పేరుకుపోయి, ఆర్థిక ఇబ్బందులకు తాళలేక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రేవంత్ సర్కారు దుర్మార్గపు పాలనవల్ల తాజాగా మరో రైతు బలయ్యాడు. ఆదిలాబాద్ రూరల్ మండలం అర్లి (బి) గ్రామానికి చెందిన రైతు తుడుం గణపతి ఓ వీడియోలో తన ఆవేదనను వెళ్లగక్కిండు. తాను 14 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని, దాదాపు 5 లక్షల రూపాయలు పెట్టుబడితే.. సాగునీరు సరిగా లేక, ఎరువులు సమయానికి దొరకక, పంట దిగుబడి తగ్గిందని.. పండిన పంటను



మార్కెట్‌కు తీసుకొస్తే కొనేవాళ్లు లేరని పసిబిడ్డలా వెక్కివెక్కి ఏడ్చిండు. ఈ అమ్ముడుపోని పంటను ఓ లీటర్ పెట్రోల్ తెచ్చి తగులబెట్టి, తాను తగులబడుడే మేలంటూ విలపించిండు. ఈ పంట అమ్ముడుపోకపోతే పరిస్థితి ఏందని వీడియో తీసిన వ్యక్తి ప్రశ్నిస్తే.. 'ఏముంది సారూ.. ఇగ ఇంత పురుగుల మందు తాగి సచ్చుడే' అని దుఃఖంతో వణుకుతున్న గొంతుతో చెప్పాడు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో తీసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో చెప్పినట్టే రైతు తుడుం గణపతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుండు. వీడియోలో గణపతి తరుక్కుపోతుంది.

## కొండెక్కి కూర్చున్న కోడి ధరలు.. కొనలేమంటున్న సామాన్యులు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలలో మాంసాహార ప్రియులకు పెరుగుతున్న చికెన్ ధరలు షాక్ ఇస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో విపరీతంగా చికెన్ ధరలు పెరగడంతో సామాన్యులు చికెన్ కొనుగోలు చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు. రంజాన్ పండుగతో పాటు, శుభకార్యాల సీజన్ కూడా కావడంతో చికెన్ కు గిరాకీ విపరీతంగా పెరుగుతుంది. అంతేకాదు ఎండాకాలం కావడ ంతో చికెన్ ఉత్పత్తి కూడా తగ్గడంతో డిమాండ్ కు తగ్గట్టుగా సరఫరా లేక చికెన్ ధరలు పెరిగాయి. బాగా పెరిగిన చికెన్ ధరలుహైదరాబాద్ మార్కెట్లో కిలో స్కిన్ లెస్



చికెన్ ధర నిన్నటి వరకు 320 రూపాయలుగా ఉండగా, నేడు ఒక్కసారిగా 30 రూపాయలు పెరిగి 350 రూపాయలకు చేరింది. నాటుకోడి ధరలు కేజీకి ఏకంగా ఎనిమిది వందల రూ పాయల వరకు పలుకుతున్నాయి.

ఆదివారం,
మార్చి 22, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# పిడుగులు, భారీ వర్షాలు - ఏపీలో ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక



**అమరావతి** :ఏపీలో పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక జారీ అయింది. నాలుగు రోజులుగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆరెంజ్ అలర్ట్ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని తాజా హెచ్చరిక జారీ చేసారు. దీంతో.. రానున్న రెండు రోజుల పాటు పలు జిల్లాల్లోని రైతాంగం అలర్ట్ గా ఉండాలని సూచించారు. కోస్తాతో పాటుగా రాయలసీమ లోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.ఏపీలోని పలు జిల్లాల్లో పిడుగుపాటు పైన ఏపీ విపత్తుల శాఖ హెచ్చరిక చేసింది. అల్లూరి, పోల వరం, కాకినాడ, తూర్పుగోదావరి , ఏలూరు,ఎన్టీఆర్, గుంటూరు,పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడతాయని అంచనా వేసింది. ఈ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక, ఎల్లో అలర్ట్ జారీ చేసిన విశాఖ, అనకాపల్లి, నెల్లూరు, వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దీంతో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు సురక్షితమైన భవనాల్లో తలదాచుకోవాలని విపత్తుల నిర్వహణ అధికారులు సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడరాదని.. ?ఇంట్లో ఉన్నప్పుడు ఎలక్ట్రానిక్ వస్తువులను వాడటం తగ్గించాలని సూచన చేసారు. వాత వరణ శాఖ కీలక సూచనలుఒక్క సారిగా ఏపీలో వాతావరణం మారిపోయింది. ఒకవైపు ఉపరితల ఆవర్తనం, మరోవైపు అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రాగల మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా తీర ప్రాంతాలు, రాయలసీమ లో ఈదురు గాలులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్ తంగా ఉండాలని సూచించింది. ప్రస్తుతం మూడు రకాల వాతావరణ పరిస్థితులు రాష్ట్రంపై ప్రభా వం చూపుతున్నాయి. దక్షిణ అంతర కర్ణాటక పరిసరాల్లో సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుండి ఉత్తర అంతర కర్ణాటక వరకు తమిళనాడు మీదుగా 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఉత్తర కోస్తా ఆంధ్ర తీరంలో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన

# రేషన్ లబ్దిదారుల కోసం ప్రభుత్వం ఊహించని నిర్ణయం, ఇక నేరుగా..



**అమరావతి** :ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డులు... రేషన్ పంపిణీలో మార్పులు తీసుకొచ్చింది. రేషన్ కోసం స్మార్ట్ కార్డులను పంపిణీ చేసింది. అదే సమయంలో రేషన్ పంపిణీ దుకాణాల ద్వారా నిర్వహిస్తోంది. ఇందు కోసం వేళల ను అమలు చేస్తోంది. షాపుల వద్దకు రాలేని వారికి ఇంటి వద్దనే పంపిణీ చేస్తోంది. ఇదే సమయంలో రేషన్ కార్డుల జారీ... మార్పులకు సంబంధించి ప్రభుత్వం వెసులు బాటు కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది.ఏపీ ప్రభుత్వం రేషన్ కార్డు దారుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి సులువుగా రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునే వెసులు బాటు కల్పించింది. దీంతో పాటుగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే విధానంలో మార్పులు తీసుకొచ్చింది. ఇప్పటివరకు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా లేదా వివరాలు మార్చుకోవాలంటే గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. సచివాలయాల్లో సిబ్బంది బిజీగా ఉండటం వల్ల రేషన్ సేవలు పొందే ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. దీనికి చెక్ పెడుతూ సేవలను సులభతరం చేస్తూ ప్రభుత్వం తాజాగా మార్పులు తెచ్చింది. దీంతో ఇక నుంచి ఈ సేవలు వార్డు సచివాలయాల్లోనే కాకుండా మీ సేవ పోర్టల్ ద్వారా రేషన్ కార్డు సేవలు ఆన్‌లైన్ ద్వారా సులువుగా పొందవచ్చు. తొమ్మిది రకాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు.
రేషన్ సేవలను సులభతరం చేస్తూఈ విధానం ద్వారా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటుగా సభ్యుల్ని తొలగించడం, కొత్త సభ్యులను చేర్చడం, కార్డు విభజన చేసుకోవడం, కార్డు స్వాధీనం, కార్డులో వివరాలు అప్‌డేట్, ఆధార్ లింక్ చేయడం, డూప్లికేట్ కార్డు పొందటం, రేషన్ షాపుల వివరాలు అప్డేట్ వంటి సేవలు మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలు సులువుగా పొంద వచ్చని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఇక అయితే ఇందుకోసం పలు నిర్ధారణ, ధృవీకరణ పత్ర ాలను సమర్పించాల్సి ఉంటుంది. కాగా.. కొత గా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే వారు వివాహ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు జిరాక్సులు, ఫొటోలను అందించాలి. అదే విధంగా రేషన్ కార్డు వివ రాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవాలంటే ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్, బర్త్ సర్టిఫికేట్ వంటివి సమర్పించాలి. ఇక ఒక అడ్రస్ మార్పులు, కుటుంబ సభ్యుల వివరాలకు సంబంధించిన పూర్తి పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి గడువు నిర్దేశించలేదు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని నిర్ణయించారు. కాగా, దరఖాస్తు చేసుకున్న తర్వాత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ప్రభుత్వం నిర్దే శించిన అర్హతల ఆధారంగా రేషన్ కార్డు చేస్తారు.

# ఏపీలోని ఆ గ్రామంలో పిడకల సమరం.. చూస్తే మీరే షాక్ అవుతారు

**కర్నూలు జిల్లా :** ఆస్పరి మండలంలోని కైరుప్పల గ్రామంలో ప్రతి సంవత్సరం పిడకల సమరం చాలా ఘనంగా జరుగుతుంది. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పిడకల సమరం భక్తులకు తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ప్రతి సంవత్సరం ఉగాది తర్వాత రోజు ఈ పిడకల సమరాన్ని భక్తులు జరుపుకుంటారు. భద్రకాళి దేవి, వీరభద్రస్వామి పండుగ సందర్భంగా రెండు వర్గాలుగా విడిపోయిన గ్రామస్థులు ఒకరిపై ఒకరు పిడకలతో కొట్టుకుంటూ తమ భక్తిని చాటుకుంటారు.
రెండువర్గాలుగా విడిపోయి పిడకలతో సమరంగ్రామస్తులు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు పిడకలు విసురుకుంటూ సమరం చేస్తారు. ఒక వర్గం స్వామివారి తరపున, మరొక వర్గం అమ్మవారి తరపున పోరాటం చేస్తారు. పోరాటంలో గాయాలైన వారు ఆ గాయాలకు స్వామివారి విభూదిని రాసుకుంటారు. మూడు రోజుల్లో ఆ గాయం నయం అవుతుంది అని వారి ప్రగాఢ విశ్వాసం. ఈ సంవత్సరం కూడా పిడకల సమరం అత్యంత ఘనంగా జరిగింది. పిడకల సమరంలో 36 మందికి స్వల్ప గాయాలుదాదాపు అరగంట పాటు హోరాహోరీగా గ్రామస్తులు రెండు వర్గాలుగా విడిపోయి పిడకలతో కొట్టుకున్నారు. ఈ పిడకల సమరంలో 36 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ వేడుకను తిలకించడానికి తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి తరలివస్తారు. గ్రామంలో వీరభద్ర స్వామి ఉత్సవాల సందర్భంగా జరిగే



ఈ పిడకల సమరం తర్వాత, గ్రామ పెద్దలు పంచాయితీ చేసి వీరభద్ర స్వామికి, భద్రకాళి అమ్మవారికి కళ్యాణం ఘనంగా జరిపిస్తారు.వీరభద్రస్వామి, భద్రకాళీ దేవి ప్రేమ కథఅయితే అనాదిగా వస్తున్న ఈ ఆనవాయితీ వెనుక ఒక ఆసక్తికర ప్రేమ కథ ఉంది. త్రేతాయుగంలో భద్రకాళి దేవి, వీరభద్ర స్వామి ప్రేమికులు. వీరభద్ర స్వామి పెళ్లిని ఆలస్యం చేయడంతో వారిద్దరి మధ్య కలహాలు మొదలయ్యాయి. తమ దేవతను మోసం చేశాడని భావించిన అమ్మవారి భక్తులు, వీరభద్ర స్వామిని పిడకలతో కొట్టి అవమానించాలని నిశ్చయించుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న వీరభద్ర స్వామి భక్తులు, ఆయనను అమ్మవారి ఆలయం వైపు వెళ్లవద్దని వేడుకున్నారు.అయినప్పటికీ, స్వామివారు ఆలయం వైపు వెళ్లగా, అమ్మవారి భక్తులు ముందుగా వేసుకున్న ప్రణాళికలో భాగంగా ఆయనపై పిడకలతో దాడి చేశారు. దాంతో స్వామి వారి తరపున భక్తులు ప్రతి దాడి చేశారు. ఆపై ఇరువర్గాల వారు శాంతించి, పంచాయతీ చేసి పెళ్లి జరిపించారని ఈ పురాణం ఈ వినూత్న ఆచారం యొక్క మూలాలను వివరిస్తుంది. అప్పటినుంచి ఇప్పటివరకు గ్రామస్తులు గ్రామ మంచి కోసం వీరభద్ర స్వామి కరుణ కోసం ఈ పిడకల సమరాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

# ఎమ్మెల్యే వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు.. పూర్తిగా దగ్ధం



**విజయనగరం** : ఏపీలోని విజయనగరం జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమా దానికి గురైంది.రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయాణికులను దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమా చారం.కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రయా ణికులను ప్రత్యామ్నాయ మార్గాల్లో గమ్యస్థానాలకు పంపించేశారు.

# టీడీపీలో విషాదం, సీనియర్ నేత కన్నుమూత..



**అనంతపురం జిల్లా:**టీడీపీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత అయిన ఉన్నం హనుమంతరాయ చౌదరి (80) మృతి చెందారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితమే ఆయన ఆరోగ్యం క్షీణించింది. దీంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆయనను అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. గత నెల రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే వున్నం హనుమంతరాయ చౌదరి కన్ను నుమూశారు. వయోభారం అనారోగ్య సమస్యలతో దాదాపు 60 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనంతపురంలోని ఆస్పత్రిలో శనివారం వేకువజామున తుదిశ్వాస విడిచారు. వార్డు సభ్యుడిగా ప్రజాసేవను ఆరంభించి, ఏడు గ్రామాలకు ఏకగ్రీవ సర్పంచ్‌గా, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మార్ఫెడ్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఆయన సేవలందించా రూ ముఖ్యంగా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ ప్రాంతంలో ఆయన అటు రాజకీయాలను ఇటు వ్యక్తిగతంగాను చెరగని ముద్ర వేసుకున్నారు.పార్టీ కీలక నేతల దిగ్భ్రాంతికళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి సర్పంచిగా, మండలం పార్టీ అధ్యక్షులుగా, సింగల్ విండో సేవలందించారు.

# త్వరలో తిరుపతి, హైదరాబాద్‌కు నేరుగా రైళ్లు : ఆ జిల్లాకు కేంద్రమంత్రి తీపికబురు




**శ్రీకాకుళం జిల్లా** :ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శుభవార్త చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుంచి కేంద్రమంత్రి అయిన కింజారపు రామ్మోహన్ నాయుడు జిల్లాను పురోగతి మార్గంలో ప్రయాణం చేసేలా అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్రకు వరప్రదాయినిగా భోగాపురం ఎయిర్పోర్ట్ దగ్గరుండి మరి నిర్మాణం చేయిస్తున్న కేంద్ర మంత్రి శ్రీకాకుళం జిల్లాకు రవాణాసౌకర్యాలు మెరుగుపడితే పారిశ్రామికంగా పురోగతి మార్గంలో ప్రయాణం చేస్తుందని భావిస్తున్నారు.మూడు రైల్వే హాల్ట్ లను ప్రారంభించిన కేంద్రమంత్రి ఈ క్రమంలోనే శ్రీకాకుళం జిల్లాకు నడుస్తున్న రైళ్ల విషయంలో కూడా ఆయన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపారు. హరిశ్చంద్రపురం వద్ద గుణ పూర్ విశాఖ ఎక్స్ప్రెస్, పాతపట్నం వద్ద రాజ్యరాణి ఎక్స్ప్రెస్, మందస వద్ద బ్రహ్మ పురం విశాఖపట్నం ఎక్స్ప్రెస్ రైళ్లకు కొత్త రైల్వే హాల్ట్ లను ప్రారంభించారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.
జిల్లా రైల్వే రంగ అభివృద్ధిలో ఆరు రైల్వే హాల్ట్ లకు 45 రోజుల స్వల్ప వ్యవధిలో అనుమతి లభించడం గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో మరో శుభవార్త చెప్పిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం నుండి తిరుపతి, హైదరాబాద్ లకు నేరుగా వెళ్లేలా రైళ్లను నడిపేందుకు కృషి చేస్తానంటూ వెల్లడించారు.
తిరుపతి, హైదరాబాద్ లకు నేరుగా రైళ్ళు.. కీలక అడుగు పడిందన్నమంత్రితిరుపతి, హైదరాబాద్ కు నేరుగా రైళ్ళు కావాలనే డిమాండ్ ఎంతో కాలంగా జిల్లా వాసుల నుండి వినిపిస్తుంది. ఇప్పటికే ఈ విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకువెళ్లాలని, ప్రస్తుతం దీనిపైన సర్వే కొనసాగుతోందని ఆయన శుభవార్త చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వెనుకబాటుకు గురైన శ్రీకాకుళం జిల్లాను అన్ని రంగాలలోనూ ముందుకు తీసుకు వెళ్లడానికి కూటమి ప్రభుత్వ హయాంలో కృషి జరుగుతుందన్నారు.జిల్లాను అగ్రభాగంలో నిలిపేలా కృషి చేస్తానన్న కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ వెల్లడించారు.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. డెయిరీ, పశుసంవర్ధక ఫారాలకు భారీ ఊరట

**అమరావతి, మార్చి 21:** పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్‌భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు నిచ్చింది. భవన అనుమతుల రుసుములో సర్కార్ సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈరోజు(శనివారం) మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకు న్నామని తెలిపారు.ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థలు పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం



కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవెలప్‌మెంట్ చార్జీలు మినహాయింపు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసు ముకు సమానంగా నిర్ణయించినట్లు తెలి పారు.ఈ నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశు పోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీ యంగా తగ్గే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. దీంతో మరింత మందికి స్వయం ఉపాధి, సంవృద్ధి లభిస్తుందని వెల్లడిం చారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ
ఈ నిర్ణయం తీసుకు న్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# తిరుమలలో అత్యాధునిక పరికరాలతో ఆహార నాణ్యత పరీక్షలు: మంత్రి సత్యకుమార్

**తిరుమల, మార్చి 21:** తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని ఏపీ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు.ఈరోజు(శనివారం) తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో పరిశోధన శాలను ప్రారంభించామని తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు.ఎన్ఏబీఎల్ అక్రిడి టేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశ ోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉం టుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాల లను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునికీకరించామని అన్నారు.

# ఈ సీజన్ మరింత కఠినంగా ఉండనుంది.. ప్రతి ఒక్కరూ 120 శాతం కష్టపడాలి



పద్దెనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ ట్రోఫీ అందుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదే ఉత్సాహంతో రెండో ట్రోఫీపై కన్నేసింది. పంతొమ్మిదో సీజన్ సన్నాహకాలను ఇప్పటికే ప్రారంభించిన ఆర్సీబీ.. డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టనుంది. ఇంకేముంది.. నిరుడు లెక్కనే చెలరేగిపోవాలని బెంగళూరు ఫ్రాంచైజీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ సహచరలను ఉద్దేశించి కీలక హెచ్చరికలు చేశాడు.ఐపీఎల్ 19వ సీజన్ మినీ వేలంలో ఆర్సీబీ కొన్న ఆటగాళ్లంతా స్క్వాడ్‌లో చేరారు. ఈ సందర్భంగా యాజమాన్యం, కోచ్ ఆండీ ఫ్లవర్ వారికి స్వాగతం పలికారు. అనంతరం మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వారితో మాట్లాడి.. ఎప్పటిలానే తన స్టయిల్లో స్ఫూర్తి రగిలించాడు. ఆర్సీబీ సన్నద్ధత గురించి మాట్లాడిన విరాట్ ఈసారి తమకు ఎదురయ్యే సవాళ్లనువివరించాడు. ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్నందున ఈసారి ఆర్సీబీకి కఠిన సవాళ్లు ఎదురవుతాయని.. మరింతగా కష్టపడాల్సిందేనని విరాట్ అన్నాడు.'గత రెండు మూడు సీజన్లుగా మేము ఎంతో శ్రమించాం. ఆ కష్టానికి ఫలితంగా నిరుడు పీఎల్ ట్రోఫీని సాధించాం. పంతొమ్మిదో సీజన్ మనకు చాలా కఠినంగా ఉండనుంది. ఎందుకంటే.. డిఫెండింగ్ ఛాంపియన్లమైన మనల్ని ఓడించేందుకు అన్ని జట్లు తమవైన వ్యూహాలతో సిద్ధంగా ఉన్నాయి. సో.. మనం ఈ కీలకమైన రోజులను వృథా చేయొద్దు. మనం అందరికంటే ముందుండాలి. కాబట్టి.. అందరూ సిద్ధంగా ఉండండి. మనం ఆర్సీబీలో ఆడినంతకాలం ఒక్క నిమిషం కూడా వృథా చేయవద్దు. ఈ రెండున్నర నెలలు మనంత 120 శాతం కష్టపడ్డాలి. ఛాలెంజర్స్‌గా మనం గర్వపడుతున్నామనేది ప్రతి ఒక్కరి ముఖంలో స్పష్టంగా కనిపించాలి' అని కోహ్లీ సహచరులను చైతన్యం చేసిన వీడియోను ఫ్రాంచైజీ ఎక్స్‌లో పెట్టింది.ఐపీఎల్ ఆరంభం నుంచి ఆర్సీబీకి మాత్రమే ఆడుతున్న కోహ్లీ ఎట్టకేలకు నిరుడు తన కలను సాకారం చేసుకున్నాడు. సారథిగా తన వల్ల కాకున్నా.. రజత్ పాటిదార్ నేతృత్వంలో చెలరేగి ఆడిన విరాట్ 18 ఏళ్లుగా ఊరిస్తున్న ఐపీఎల్ ట్రోఫీని అందుకున్నాడు. తొలి సీజన్ నుంచి నిలకడగా రాణిస్తున్న అతడు 8 శతకాలతో, 63 అర్ధ శతకాలతో ఐపీఎల్ కింగ్‌గా అవతరించాడు. ఇప్పటివరకూ 267 మ్యాచుల్లో 8,661 పరుగులు చేసిన విరాట్ ..9 వేల పరుగులకు చేరువలో ఉన్నాడు. మార్చి 28న జరుగనున్న ఆరంభ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బెంగళూరు తలపడనుంది.

# రాములోరి సన్నిధిలో లక్నో క్రికెటర్లు.. అన్ని విజయాలే సిద్ధించాలని పూజలు..



ఐపీఎల్‌కు కౌంట్‌డౌన్ మొదలవ్వడంతో ఇప్పటికే పలు ఫ్రాంచైజీల ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చుతున్నారు. ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్ క్రికెటర్లు ప్రాక్టీస్ ముమ్మరం చేయగా.. లక్నో సూపర్ జెయింట్స్ సైతం మైదానంలోకి దిగనుంది. పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జెర్సీతో ఆడనున్న లక్నో జట్టు.. టోర్నీ సన్నద్ధతకు ముందు అయోధ్యలోని రామజన్మ భూమిని దర్శించుకుంది. శనివారం కెప్టెన్ రిషభ్ పంత్ ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా సహా క్రికెటర్లు రాములోరి దీవెనలు తీసుకున్నారు. పంతొమ్మిదో సీజన్‌ను గొప్పగా ఆరంభించాలనే ఉద్దేశంతో లక్నో సూపర్ జెయింట్స్ ఆటగాళ్లు రాముడి ఆలయాన్ని సందర్శించారు. దేవుడి ఆశీస్సులతో టోర్నీలో ఇరగదీసేందుకు సిద్ధమవుతున్నారు. శనివారం తమ టీమ్ అయోధ్య రాముడిని దర్శించుకున్న ఫోటోలను లక్నో ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో పంచుకుంది.

'రాముడికి ప్రార్ధనలు చేయడం కొత్తమే కాదు. ఐపీఎల్ కొత్త సీజన్ ప్రారంభం కాబోతున్న వేళ.. మా జట్టు ఆటగాళ్లందరు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆ రాముడి ఆశీర్వాదం ఉంటే అన్నీ అనుకూలంగా జరుగుతాయి' అని సంజీవ్ గొయెంకా ఏఎన్ఐతో తెలిపాడు.

ఐపీఎల్‌లో మూడుసార్లు ప్లే ఆఫ్స్ వరకూ పరిమితమైన లక్నో సూపర్ జెయింట్స్ గత సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచింది. రిషభ్ పంత్ కెప్టెన్సీలో ఆరే విజయాలతో నాకౌట్‌కు ముందే నిష్క్రమించింది. అయితే.. ఈసారి కొత్త జెర్సీతో ఆడనున్న లక్నో మైదానంలో చెలరేగిపోవాలనుకుంటోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఏప్రిల్ 11న మ్యాచ్‌తో లక్నో టోర్నీలో అడుగు పెట్టనుంది.

# తొలి మ్యాచ్‌లోనే రికార్డు సెంచరీ.. చరిత్రను తిరగరాసిన పదిహేనేళ్ల అమ్మాయి..



పొట్టి క్రికెట్‌లో అబ్బాయిలే కాదు అమ్మాయిలు తమ తడాఖా చూపిస్తున్నారు. తమదైన పవర్ హిట్టింగ్‌తో ఈతరం మహిళా క్రికెటర్లు తొలి మ్యాచ్‌లోనే రికార్డులు బద్ధలు కొడుతున్నారు. అరంగేట్రంలో అదిరే ఆటతో శతకంతో చరిత్ర సృష్టించింది పదిహేనేళ్ల అమ్మాయి. రువాండా జట్టు తరఫున మెరుపు ఇన్నింగ్స్‌తో సెంచరీ బాదిన ఫాన్నీ ఉతగ్నీమనిండే నయా రికార్డు నెలకొల్పింది.'గల్లీ చిన్నది గరీబోళ్ల కథ పెద్దది' అన్నది అన్నట్టు.. చిన్న దేశానికి చెందిన ఫాన్నీ ఉతగ్నీమనిండే చరిత్రను లిఖించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన ఆగమనాన్ని ఘనంగా చాటుతూ తొలి మ్యాచ్‌లోనే వంద కొట్టేసింది. శనివారం ఘనా జట్టుపై సునామీ ఇన్నింగ్స్ ఆడిన ఫాన్నీ.. 65 బంతుల్లో 111 పరుగులతో అజేయంగా నిలిచింది. టీ20ల్లో మొట్టమొదటి మ్యాచ్‌లోనే వంద కొట్టిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచిన తను.. మహిళల టీ20ల్లో మూడంకెల స్కోర్ కొట్టిన చిన్న వయస్కురాలిగా మరో రికార్డు తన పేరిట రాసుకుంది.టాప్ -3లో వీళ్లేతూర్పు ఆఫ్రి.కా లోని రువాండా

క్రికెట్‌లో కొత్త తార పుట్టుకొచ్చింది. ఫాన్నీ ఉతగ్నీమనిండే విధ్వంసక ఆటతో అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో శతకంతో రెచ్చిపోయింది. 15 ఏళ్ల 223 రోజుల వయసులో పొట్టి క్రికెట్‌లో అరంగేట్రం చేసిన తను.. ఆకాశమే హద్దుగా చెలరేగి సెంచరీతో కదం తొక్కింది. ఫానీ ధాటికి గతంలో అత్యధిక స్కోర్ (96 నాటౌట్)తో రికార్డు నెలకొల్పిన కరెన్ రోల్టన్(ఇంగ్లండ్) రెండో స్థానానికి పడిపోయింది. అరంగే్ర టంలోనే 90 పరుగులు చేసిన స్టెఫానీ టేలర్(వెస్టిండీస్) మూడో స్థానంలో కొనసాగుతోంది.

# కోల్‌కతాకు వరుసగా షాకిస్తున్న పేసర్లు.. ఐపీఎల్‌కు దూరమైన ప్రధాన బౌలర్



పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్ ఆరంభానికి ముందే కోల్‌కతా నైట్ రైడర్స్ వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ జట్టు ఫాస్ట్ బౌలర్లు ఒక్కొక్కరుగా గాయాల పాలవుతున్నారు. ఇప్పటికే హర్షిత్ రానా, మథీశ పథిరనలు టోర్నీకి దూరమవ్వగా.. ఆకాశ్ దీప్ సైతం గాయం కారణంగా మెగా టోర్నీ నుంచి వైదొలిగాడు. దాంతో.. కోల్‌కతా పేస్ దళం దాదాపుగా ఖాళీ అయింది. ఇప్పటికే రానా, పథిరన స్థానంలో ఎవరిని తీసుకోవాలి? అని మల్లగుల్లాలు పడుతున్న ఫ్రాంచైజీకి ఇప్పుడు ఆకాశ్‌కు ప్రత్యామ్నాయం వెతకడం పెద్ద తలనొప్పిగా మారింది. ఐపీఎల్ పండుగకు ముందే ఫ్రాంచైజీలను గాయాలు వెంటాడుతున్నాయి. ఫలితంగా పలు జట్లు ప్రధాన పేసర్ల సేవల్ని కోల్పోతున్నాయి. అన్నిటికంటే ఎక్కువగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీని ఆటగాళ్ల గాయాలు కలవరపరుస్తున్నాయి. గత మూడు సీజన్లలో పేస్ భారం మోస్తున్న హర్షిత్ రానా మోకాలి గాయంతో దూరమవ్వగా.. వేలంలో రూ.కోట్లు కొల్లగొట్టిన మథీశ పథిరన ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆకాశ్ దీప్ ఉన్నాడులే అనుకున్న యాజమాన్యానికి పెద్ద షాకే తగిలింది.

రూ.కోటి పలికి

ఈమధ్య కాలంలో మైదానంలో కంటే రిహాబిలిటేషన్ సెంటర్లోనే ఎక్కువగా గడుపుతున్న ఆకా శ్ దీప్ ఐపీఎల్ ఆరంభానికి ముందే మరోసారి గాయపడ్డాడు. నిరుడు అబుధాబీలో జరిగిన మినీ వేలంలో రూ.1 కోటి పలికిన ఈ పేసర్ సైతం గాయంతో ఐపీఎల్ నుంచి నిష్క్రమించాడు. ఈ విషయాన్ని 'క్రిక్‌బజ్'తో కోల్‌కతా ఫ్రాంచైజీ అధికారి ఒకరు ధ్రువీకరించారు. 'దురదృష్టవశాత్తూ ఐపీఎల్ నుంచి ఆకాశ్ దీప్ వైదొలిగాడు' అని ఆయన చెప్పారు. దాంతో.. ఇప్పుడు కోల్‌కతా పేస్ దళంలో కొత్తగా వచ్చిన బ్లెస్సింగ్ ముజరబానీ (దీశ్రీవంంఱఅస్త్ర వీబఓతీఖుఝఅఱ)పై బౌలింగ్ భారం పడనుంది. 19వ సీజన్ తొలి పోరులో మార్చి 29న ముంబై ఇండియన్స్‌తో కోల్‌కతా తలపడనుంది.

# సీఎస్కే ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. ధోనీకి ఏమైంది



ఐపీఎల్ 19 సీజన్ మార్చి 28న ప్రారంభం కానున్నసంగతి తెలిసిందే. ఐపీఎల్ ప్రారంభానికి కౌంట్ డౌన్ మొదలు కాగా.. సీఎస్కే క్యాంపులో ఆందోళన నెలకొంది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరుగుతున్న ప్రాక్టీస్ సెషన్‌లో ఎంఎస్ ధోనీ కుంటుతూ నడుస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. 44 ఏళ్ల వయస్సులోనూ జట్టుకు వెన్నుముకగా నిలుస్తున్న ఎంఎస్ ధోనీ గాయం సీఎస్కే వ్యూహాలను దెబ్బతీసేలా ఉంది.

వైరల్ వీడియోలో ఏం ఉందంటే?ట్రైనింగ్ సెషన్ ముగించుకుని తన కిట్ బ్యాగ్ పట్టుకుని ఎంఎస్ ధోనీ స్టేడియం బయటకు వస్తున్న సమయంలో ఆయన నడకలో కొంచెం తేడా కనిపించింది. అడుగులు వేయడానికి ఎంఎస్ ధోనీ ఇబ్బంది పడుతున్నట్లు వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. సాధారణంగా చురుగ్గా ఉండే ఎంఎస్ ధోనీ ఇలా కుంటుతూ కనిపించడం ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. గత కొన్ని సీజన్ల నుంచి ఎంఎస్ ధోనీ తన ఫిట్‌నెస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. అందుకే ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా చివర్లో ఫినిషర్‌గా వస్తున్నాడు.కేవలం ఎంఎస్ ధోనీ మాత్రమే కాదు.. సీఎస్కే జట్టులో గాయపడిన ఆటగాళ్ల జాబితా పెరుగుతోంది. నాథన్ ఎల్లిస్ తొడ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరుమయ్యాడు. డెత్ ఓవర్లలో ఎల్లిస్ లేకపోవడం జట్టు బౌలింగ్‌పై ప్రభావం చూపనుంది. మాథ్యూ షార్ట్ బొటనవేలు ఫ్రాక్చర్ కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు.ధోనీకి ప్రత్యామ్నాయంగా సంజూ శాంసన్!ధోనీకి గాయమైనా.. ఈ సారి సీఎస్కే యాజమాన్యం దగ్గర ఓ బలమైన ప్రత్యామ్నాయం ఉంది. అతడే సంజూ శాంసన్. ఈ సీజన్లో సంజూ శాంసన్ జట్టులోకి రావడంతో వికెట్ కీపింగ్ బాధ్యతలు పంచుకోవడానికి వీలవుతుంది. ఎంఎస్ ధోనీ ఫిట్‌నెస్‌ను బట్టి కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడుకోవాలా లేదా విశ్రాంతినివ్వాలా అనే విషయంలో జట్టు యాజమాన్యానికి ఇప్పుడు కొంత వెసులుబాటు దొరికింది. జట్టులో మెరుపు దాడి చేసే ఉర్విల్ పటేల్ కూడా అందుబాటులో ఉన్నాడు.

గత సీజన్ లెక్కలు ఇలా..

గత సీజన్‌లో ఎంఎస్ ధోనీ 14 మ్యాచ్‌ల్లో 196 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ గాయపడిన సమయంలో జట్టు కెప్టెన్సీ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సారి కూడా ధోనీ ఫిట్‌గా ఉంటే ఫినిషర్‌గా మెరుపులు మెరిపిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. ధోనీ గాయం గురించి అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

# పాకిస్తాన్ క్రికెట్ కు ఓ దండం.. మెయిన్ విలన్ ఆయనే



పాకిస్తాన్ క్రికెట్ జట్టు వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. టీ20 వరల్డ్ కప్ లో విఫలం కావడం, అనంతరం బంగ్లాదేశ్ తో ఆడిన సిరీస్ ను 2-1 తేడాతో ఓడిపోవడం మరిన్ని కష్టాల్లోకి నెట్టింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు వ్యవహార శైలి పట్లా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఒక వెలుగు వెలిగిన ఈ జట్టు క్రమంగా అథఃపాతాళానికి పడిపోతోండటం అటు క్రికెట్ అభిమానులను సైతం నివ్వెరపరుస్తోంది. ఇప్పట్లో కోలుకులేని విధంగా తయారవుతుంది.

పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై తాజాగా మాజీ హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ ఘాటు విమర్శలు చేశారు. జట్టు సాధారణ కార్యకలాపాల్లో కూడా బోర్డు విపరీతంగా జోక్యం చేసుకుంటుందని వ్యాఖ్యానించారు. జట్టుపై పెత్తనం సాధించడంలో భాగంగా బోర్డులో అంతర్గత కలహాలు తీవ్రంగా ఉన్నాయని విమర్శించారు. మొహసిన్ నక్వీ నేతృత్వంలోని ఈ గందరగోళ వ్యవస్థలో ఏ కోచ్ అయినా విజయం సాధించడం అసాధ్యమని తేల్చి చెప్పారు.సనత్ జయసూర్య తర్వాత శ్రీలంక హెడ్ కోచ్‌గా కిర్‌స్టన్ బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా టాక్ స్పోర్ట్స్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. అనేక విషయాలను ప్రస్తావించారు. 2024లో పాకిస్తాన్ హెడ్ కోచ్ గా కిర్ స్టన్ అపాయింట్ అయిన విషయాన్ని గుర్తు చేసుకున్నారాయన. ఆరు నెలల్లోనే రాజీనామా చేశారు. అతని సారథ్యంలో పాకిస్తాన్ జట్టు ఒక్క వన్డే కూడా ఆడకుండా తాను ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో వివరించారు.

జట్టు కార్యకలాపాల్లో బోర్డు నిరంతర జోక్యం, కనీస గౌరవం ఇవ్వకపోవడం వంటి పరిణామాలు అక్కడి వర్క్ కల్చర్ ను విషపూరితంగా మార్చివేసిందని కిర్ సెన్ అన్నారు. ఎటువంటి ప్లేయర్ అయినా ఆ జట్టు హెడ్ కోచ్ గా రాణించడం అసాధ్యమని తేల్చి చెప్పారు. "ఇతర విషయాల కన్నా తనను ఎక్కువగా ఆశ్చర్యపరిచిన అంశం బోర్డు జోక్యం. ఈ స్థాయిలో జోక్యాన్ని నేను ఇంతకు ముందెన్నడూ చూడలేదు. ఇది నన్ను ఆశ్చర్యపరిచింది.." అని కిర్‌స్టన్ అన్నారు. పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బోర్డు.. కోచింగ్ స్టాఫ్ ను బలిపశువులను చేసేదని కిర్‌స్టన్ వివరించారు. జట్టు ఓటమిపాలైనప్పుడు ప్లేయర్లు, హెడ్ కోచ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్ కు అండగా ఉండటానికి బదులు ఆంక్షలు విధించేదని తప్పుపట్టారు. "బోర్డు నుంచి నిరంతరం ఇబ్బందులు ఉన్నప్పుడు, కోచ్ వచ్చి ఆటగాళ్లతో కలిసి పనిచేయడం కష్టం. ఇది కష్టమైనది, చెత్త ప్రదర్శనలకు శిక్షాత్మక చర్యలు ఉండేవి" అని ఆయన తెలిపారు. 2024 టీ20 ప్రపంచ కప్ నుండి పాకిస్తాన్ నిష్క్రమించిన తర్వాత అధికార పోరాటాలే కిర్‌స్టన్ రాజీనామాకు కారణం. జట్టు ఫిట్‌నెస్, మానసిక విధానాన్ని మెరుగుపరచడానికి ప్రయత్నించినప్పటికీ, ఆయన అధికారాలకు కోత పెట్టింది బోర్డు. ఎంపిక కమిటీపై ప్రధాన కోచ్ ఓటు హక్కులను పీసీబీ తొలగించింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటన సమయంలో కిర్‌స్టన్‌కు తెలియకుండా జట్టును చర్చనీయాంశమైంది.

# మీకు అర్థమవుతోందా.. 'ధురంధర్2' తీయడం వెనక పక్కా రాజకీయ వ్యూహం




రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన 'ధురందర్ 2' ప్రస్తుతం బాక్సాఫీస్ దగ్గర కాసులు కురిపిస్తోంది. ప్రేక్షకుల భావోద్వేగాలను అడ్డుగా పెట్టుకొని, నిజ జీవితంలో రాజకీయంగా తీసుకున్న నిర్ణయాలు ప్రజల మంచికోసమని చెప్పే ప్రయత్నాన్ని దర్శకుడు ఆదిత్య ధర్ ఈ సినిమా ద్వారా చేశారు. అయితే ఎవరి ఆదేశాల ప్రకారం, ఎవరి అడుగులకు మడుగులు ఒత్తడం కోసం ఈ పనిచేశారో ఆయనకే తెలియాలి. దేశవ్యాప్తంగా ప్రజల మనసుల్లో, ప్రేక్షకుల ఆలోచనా భావాల్లో విద్వేషపూరిత చీలిక తెచ్చే ప్రయత్నం మాత్రం చేశారు.

రణవీర్ ను ఎంచుకోవడం వెనక ఒక పక్కా వ్యూహంరాజకీయాల్లో కొన్ని నిర్ణయాలు తీసుకున్నప్పుడు ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతాయి. కానీ, 'ధురందర్ 2'లో ఆ నిర్ణయాల వెనుక ఉన్న 'మంచితనాన్ని' లేదా 'అవసరాన్ని' భావోద్వేగపూరితంగా చూపించే ప్రయత్నం చేశారు. ఒక నాయకుడు కఠినమైన నిర్ణయాలు తీసుకున్నా, అది ప్రజల కోసమే అనే భావనను ప్రేక్షకుల మనసులో బలంగా నాటడమే ఈ సినిమా అసలు లక్ష్యం. రణవీర్ సింగ్ లాంటి మాస్ ఫాలోయింగ్ ఉన్న హీరోను ఎంచుకోవడం వెనుక పెద్ద ప్లాన్ ఉంది. యువతను, సామాన్య ప్రజలను ఆకర్షించడంలో ఆయనకున్న క్రేజ్ సినిమాలోని రాజకీయ సందేశాన్ని త్వరగా జనాల్లోకి తీసుకెళ్తుంది. నాయకుడి వ్యక్తిత్వాన్ని ఒక 'ప్రజా పోరాట యోధుడు' గా చూపించి రాజకీయ మైలేజ్ పొందాలనే వ్యూహం స్పష్టంగా కనిపించింది.

ఇలాంటి సినిమాలు సాధారణంగా ఎన్నికల ముందు లేదా రాజకీయంగా కీలకమైన సమయాల్లోనే విడుదలవుతుంటాయి. 'ధురందర్ 2' కూడా సరైన సమయంలో రావడం వల్ల, ఓటర్లలో ఒక రకమైన సానుకూలతను సృష్టించేందుకు ఇది ఒక 'రాజకీయ అస్త్రం'లా పనిచేస్తుంది.

సినిమాలో ప్రతి అడుగును 'మాస్టర్ స్ట్రోక్' గా చూపిస్తారు. వాస్తవానికి రాజకీయాల్లో లాభనష్టాలు రెండూ ఉంటాయి, కానీ స్క్రీన్ మీద కేవలం విజయాలను, త్యాగాలను మాత్రమే హైలైట్ చేస్తారు.

సినిమా ద్వారా రాజకీయ నిర్ణయాలను పాలిష్ చేసి, అవి సరైనవే అని ప్రజలను నమ్మించే ప్రయత్నం వంద శాతం వాస్తవం. ఏ రాజకీయ సినిమా అయినా 60% వాస్తవం, 40% నాటకీయత తో ఉంటుంది. 'ధురందర్ 2' విషయంలో కూడా ఆ ప్లాన్ పక్కాగా అమలు జరిగిందని చెప్పొచ్చు. అయితే రణవీర్ సింగ్ నటన ఆ రాజకీయ సందేశానికి మరింత బలాన్ని చేకూర్చింది.

# మెగా ఫ్యామిలీతో 'ఉస్తాద్ భగత్ సింగ్' స్పెషల్ షో.. థియేటర్‌లో ఫుల్ ఎంజాయ్ చేసిన చిరు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఉగాది కానుకగా మార్చి 19న విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు నుంచే ప్రేక్షకుల్లో భారీ స్పందనను రాబట్టింది. పవన్ కళ్యాణ్ మార్క్ మాస్ ఎలిమెంట్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను థియేటర్లలో అలరిస్తున్నాయి.సినిమాకు వస్తున్న పాజిటివ్ టాక్, మంచి వసూళ్లతో చిత్ర యూనిట్ ఆనందంలో ఉంది. ఈ నేపథ్యంలో మెగా ఫ్యామిలీ సభ్యులు కలిసి ఈ సినిమాను ప్రత్యేకంగా వీక్షించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మెగాస్టార్ చిరంజీవి తన సతీమణి సురేఖతో కలిసి ఈ సినిమాను చూసారు. అలాగే పవన్ కళ్యాణ్ తన భార్య అన్నా లెజినోవాతో కలిసి ఈ స్పెషల్ స్క్రీనింగ్‌లో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక ప్రదర్శనలో హీరోయిన్ శ్రీలీల, దర్శకుడు అనిల్ రావిపూడి, అలాగే నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌కు చెందిన నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి కూడా హాజరయ్యారు. ముఖ్యంగా మెగా బ్రదర్స్ ఇద్దరూ ఒకే చోట కలిసి సినిమా చూడడం అభిమానులకు కన్నుల పండుగగా మారింది. ఈ స్పెషల్ షోకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో విడుదల చేయగా, అది క్షణాల్లోనే వైరల్ అయింది. అభిమానులు భారీగా షేర్ చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ డైలాగ్స్ థియేటర్లలో ఈలలు వేయించేలా చేస్తున్నాయి. ఇక వసూళ్ల విషయానికి వస్తే, 'ఉస్తాద్ భగత్ సింగ్' ఇప్పటికే మంచి కలెక్షన్లు రాబడుతోంది. లాంగ్ వీకెండ్ ఉండటంతో ఈ సినిమా మరిన్ని రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఇది సినిమా కాదు.. ప్రేక్షకుల సహనానికి పరీక్ష.. 'ధురంధర్ 2'పై నటి రమ్య విమర్శలు



బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తున్నప్పటికీ మరోవైపు విమర్శలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అధికార పార్టీ బీజేపీ ప్రచార చిత్రమని ఇప్పటికే పలువురు ప్రముఖులతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, మలయాళ దర్శకుడు దేవదత్ షాజీ తదితరులు ఈ సినిమా ఉద్దేశిస్తూ పరోక్షంగా కామెంట్లు చేశారు. అయితే తాజాగా కన్నడ నటి, మాజీ ఎంపీ రమ్య కూడా స్పందిస్తూ.. ఈ సినిమాపై విమర్శలు గుప్పించారు. రమ్య ఎక్స్ వేదికగా ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఇప్పుడే 'ధురంధర్ 2' చూశాను.. బాబోయ్.. ఎంతో కంటెంట్ ఉన్న ఒక కథను ప్రేక్షకుల సహనానికి పరీక్షగా ఎలా మార్చాలో ఈ సినిమా ద్వారా నేర్చుకోవచ్చు. ఈ సినిమా చూస్తుంటే అసలు ముగింపు లేని ఒక బోరింగ్ సబ్జెక్ట్ చదువుతున్నట్లు ఉంది. ఒకానొక దశలో మన మెదడు పనిచేయడం ఆగిపోయి, స్క్రీన్ మీద జరుగుతున్న నవ్వొస్తుంది.

# రామ్ చరణ్ బర్త్ డేకు బిగ్ సర్ ప్రైజ్: పెద్ది నుంచి




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ సినిమా పెద్ది. రూరల్ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా జానర్‌లో రూపొందుతోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ఈ చిత్రాన్ని సమరిస్తున్నాయి. ఇందులో జాన్వీ కపూర్, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తోన్నారు. ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చారు. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.ఈ పరిస్థితుల్లో రామ్ చరణ్ అభిమానులకు శుభవార్త అందింది. పెద్ది మూవీ టీజర్ ఈ నెల ఈ నెల 27న విడుదల కానుంది. శ్రీరామనవమి పండగ, అదే రోజు మెగా పవర్ స్టార్ పుట్టినరోజును పురస్కరించుకుని టీజర్ టైటిల్, కుస్తీ సాంగ్ ను విడుదల చేయాలని యూనిట్ ప్లాన్ చేసింది. పెద్ది టీజర్ టీజర్‌కు కుస్తీ అనే పేరు పెట్టే అవకాశం ఉంది. దీని ద్వారా గ్రామీణ క్రికెట్ ప్రపంచంలో సాగే హై-ఎనర్జీ దృశ్యాలను వీక్షకులకు పరిచయం చేయనుంది యూనిట్.

ఏప్రిల్ 30న థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ ను జరుపుకొంటోంది. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా అచ్చియమ్మ అనే ఓ రూరల్ బ్యాక్ గ్రౌండ్ క్యారెక్టర్ లో కనిపించనుంది. వృద్ధి సినిమాస్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై వెంకట సతీష్ కిలారు, ఇషాన్ సక్సే నా నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన రెండవ సింగిల్ "రై రై రా రా" అదరగొట్టింది. రామ్ చరణ్ హై-ఎనర్జీ కొరియోగ్రఫీ, ఏఆర్ రెహ్మాన్ గాత్రంతో తెలుగు, తమిళ భాషల్లో ఆకట్టుకుంటోంది.ప్రస్తుతం హైదరాబాద్ లో వేసిన సెట్ లో క్లైమాక్స్ సన్నివేశాలను తెరకెక్కిస్తోన్నారు దర్శకుడు బుచ్చిబాబు సానా. ఇంకో నాలుగు రోజుల్లో టాకీ మొత్తం కంప్లీట్ అవుతుందని తెలుస్తోంది. ఇప్పటికే రామ్ చరణ్ డబ్బింగ్ సైతం మొదలు పెట్టారు. ఇంకా రెండు పాటలు బ్యాలెన్స్ ఉన్నాయి.

# 'బ్యాండ్ మేళం' ట్రైలర్ రిలీజ్ .. 'కోర్టు' కపుల్ మరో హిట్టు కొట్టేలాగే ఉన్నారుగా




హర్ష్ రోషన్, శ్రీదేవి అపల్ల జంటగా నటించిన 'బ్యాండ్ మేళం' చిత్ర ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. సతీష్ జవ్వాజి దర్శకత్వంలో, కోన వెంకట్ నిర్మించిన ఈ చిత్రం పక్కా పల్లెటూరి ప్రేమకథగా రూపొందింది. బావమరదళ్ల అనుబంధం, అపార్థాల చుట్టూ సాగే ఈ కథలో విజయ్ బుల్గానిన్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తొలుత మార్చి 13న విడుదల కావాల్సిన ఈ సినిమా, పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల కారణంగా వాయిదా పడి మార్చి 26న రిలీజ్ కానుంది.

'కోర్టు' చిత్రంతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న యువ జంట హర్ష్ రోషన్ , శ్రీదేవి అపల్ల మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. వీరిద్దరూ జంటగా నటించిన తాజా చిత్రం 'బ్యాండ్ మేళం' ఒక స్వచ్ఛమైన గ్రామీణ నేపథ్య ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ (కోన ఫిల్మ్ కార్పొరేషన్) సమర్పణలో రూపొందిన ఈ చిత్రానికి సతీష్ జవ్వాజి దర్శకత్వం వహించారు. 'బేబి' వంటి సెన్సేషనల్ హిట్ చిత్రానికి సంగీతాన్ని అందించిన విజయ్ బుల్గానిన్ ఈ సినిమాకు మ్యూజిక్ అందించడం విశేషం. సీనియర్ నటుడు సాయి కుమార్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో కనిపిస్తుండటంతో సినిమాకు మరింత వెయిటేజీ పెరిగింది.తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేసి చిత్ర యూనిట్‌కు తన శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌ను గమనిస్తే, ఇది ఒక పక్కా పల్లెటూరి నేపథ్య రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. చిన్నప్పటి నుంచి బావమరదల్లా కలిసి పెరిగిన గిరి (హర్ష్ రోషన్), రాజి (శ్రీదేవి)ల మధ్య ఏర్పడిన అనుబంధం, ఆ తర్వాత కొన్ని పరిస్థితులు, అపార్థాల వల్ల వారు ఎలా దూరమయ్యారు, సంగీతం వారి జీవితాలను ఎలా ప్రభావితం చేసింది అనే అంశాలను చాలా ఆసక్తికరంగా చూపించారు. రోషన్ తన సహజసిద్ధమైన నటనతో మెప్పించగా, శ్రీదేవి తన అందం, అభినయంతో ఆకట్టుకుంది.నిజానికి ఈ చిత్రాన్ని మార్చి 13నే విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే, పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 19న విడుదలవుతుండటంతో, పోటీని నివారించేందుకు 'బ్యాండ్ మేళం' టీమ్ తమ సినిమాను రెండు వారాల పాటు వాయిదా వేసింది. ఈ గ్యాప్‌ను మేకర్స్ ప్రమోషన్ల కోసం అద్భుతంగా వాడుకున్నారు. ప్రస్తుతం అన్ని అడ్డంకులు తొలగిపోయి, ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విజయ్ బుల్గానిన్ అందించిన మెలోడీ సాంగ్స్, కోన వెంకట్ మార్క్ ఎంటర్టైన్మెంట్, భావిస్తున్నారు.

# విజయ్ రాజకీయాలపై కమల్ హాసన్ కామెంట్స్... నెటిజన్ల విమర్శలు



తమిళ సినీ పరిశ్రమలో స్టార్ హీరోగా గుర్తింపు పొందిన కమల్ హాసన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా నటుడు విజయ్ రాజకీయాల్లోకి రావడం, రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోతున్న నేపథ్యంలో కమల్ హాసన్ చేసిన కామెంట్స్ వివాదానికి దారితీశాయి. రీసెంట్‌గా మీడియాతో మాట్లాడిన కమల్ హాసన్ తన సినిమా, రాజకీయ ప్రయాణంపై పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా, తమిళనాడులో డీఎంకేతో పొత్తు చర్చలు జరుగుతున్న సమయంలో, తమిళగ వెట్రి కగజం పార్టీ అధినేత విజయ్ గురించి విలేకరులు ప్రశ్నించారు.విజయ్ పెరంబూర్ నుంచి పోటీ చేసే అవకాశాలపై మీ అభిప్రాయం ఏంటి అని అడగగా, కమల్ హాసన్ నవ్వుతూ, "నాకెందుకు ఆ విషయం? నాకు చాలా పనులు ఉన్నాయి, వాటిపైనే దృష్టి పెట్టాలి" అని సమాధానం ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయ్యాయి. కమల్ హాసన్ స్పందనపై అనేక మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకే రంగానికి చెందిన నటుడు రాజకీయాల్లోకి అడుగుపెడుతుంటే కనీసం అభినందనలు తెలపాల్సిందిగా కొందరు అభిప్రాయపడ్డారు. ఇంత నిర్లక్ష్యంగా మాట్లాడాల్సిన అవసరం ఏముంది? , తోటి నటుడికి కనీసం శుభాకాంక్షలు చెప్పలేరా? అంటూ విమర్శలు వెల్లువెత్తాయి.

మరోవైపు, తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.రజనీకాంత్ రాజకీయ ప్రవేశంపై గతంలో వచ్చిన వివాదాలు మళ్లీ చర్చకు వచ్చాయి. రాజకీయాల్లోకి రావాలని భావించినప్పటికీ ఆరోగ్య కారణాలతో ఆయన వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కమల్ హాసన్ .. డీఎంకే తో సీట్ల సర్దుబాటు చర్చలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. చర్చలు ఇంకా జరుగుతున్నాయి, తుది నిర్ణయం వచ్చిన తర్వాత వెల్లడిస్తాం అని తెలిపారు. సీట్ల సంఖ్య కంటే కూటమి ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, విజయ్ తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కగజం ద్వారా ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. ప్రజల్లోకి వెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. తమిళనాడులో సినీ నటులకు రాజకీయాల్లో మంచి ఆదరణ ఉండటంతో విజయ్ రాజకీయ ఆరంగేట్రం కూడా ఆసక్తికరంగా మారింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567